


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

బుధవారం

వైఎస్ఆర్ కడప మరియు అన్నమయ్యజిల్లా

పేజీలు - 08


### జనవరి 23, 24, 25 తేదీలలో..

# శుభే ఆంధ్రాకే ఖురానోకా దీనీ ఇజ్తెమా

### జిల్లా ఇంచార్జి మంత్రి సవిత, రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్



**కడపజిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర స్థాయి "శుభే ఆంధ్రాకే ఖురానోకా దీనీ ఇజ్తెమా" కార్య క్రమాన్ని ప్రశాంతంగా విజయవంతంగా నిర్వ హణకు సంబంధించిన ఏర్పాట్ల పై వై ఎస్ ఆర్ కడప జిల్లా.. సి.కే.దిన్నే మండలం.కొప్పర్తి పారి శ్రామిక వాడలో కార్యక్రమ నిర్వహణ జరుగు ప్రాంతంలో మంగళవారం సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత,రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్,జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి,ఎస్. పి షెల్కే నచికేత్ విశ్వనాథ్, కమలాపురం శాసన సభ్యులు పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి.. కొప్పర్తి పారిశ్రామిక వాడ సమీపంలో 350 ఎకరాల విస్తీర్ణంలో జనవరి 23, 24, 25 తేదీల్లో నిర్వహించనున్న ఇస్తేమా కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా జిల్లా అధికారులు, ఇస్తేమా కమిటీ సభ్యులతో సమావేశ నిర్వహించారు. ఇస్తేమా కార్యక్రమానికి సంబంధించిన రోడ్ మ్యాపు త్రాగునీరు,విద్యుత్, మెడికల్, ట్రాఫిక్, బందోబస్తు, ఫైర్ సేఫ్టీ, బ్యారికెట్స్ తదితర మౌలిక అంశాలపై ఇప్పటి వరకు జరిగిన ఏర్పాటు పై జిల్లా ఇంచార్జి మంత్రి, ..మిగతా 2పేజీలో






### ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి కూటమి..

# ప్రభుత్వం కట్టుబడి ఉంది

### ఆసుపత్రిలోని అన్ని విభాగాలను అభివృద్ధి చేసి పేదలకు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తాం

### ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం మంత్రి ..మిగతా 2పేజీలో

## ఘనంగా వాసవి కన్యకాపరమేశ్వరి

# ఆత్మార్పణ కార్యక్రమం

### అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

### చమర్తికీ పూర్ణకుంభ స్వాగతం పలికిన ఆలయ చైర్మన్లు,ఆలయ వేద పండితులు



**రాజంపేట, మేజర్‌న్యూస్:** శ్రీ కన్యకా పరమేశ్వరి వాసవి మాత ఆత్మార్పణ కార్యక్రమాన్ని రాష్ట్ర పండుగ కూటమి ప్రభుత్వం నిర్వహించడం శుభ పరిణామమని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. మంగళవారం రాజంపేట పట్టణం నందు పర్యటిస్తూ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలను చమర్తి జగన్ మోహన్ రాజు సమర్పించారు.అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలలో అయన పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ చైర్మన్లు,ఆలయ అర్చకులు చమర్తికి పూర్ణకుంభ స్వాగతం

..మిగతా 2పేజీలో

### అంగన్వాడి కేంద్రాలపై...

# పర్యవేక్షణ లోపమా..?



**కలసపాడు మేజర్‌న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల అభివృద్ధి కోసం అంగన్వాడి పాఠశాలను ఏర్పాటు చేసి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంటే కొందరు అంగన్వాడీ టీచర్లు విధుల పట్ల అలసత్వం వహిస్తున్నారు. విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించడంతో పాటు వారికి చిన్న వయసులోనే నైతిక విలువలు నేర్పించాలనే ఉద్దేశంతో ఒక అంగన్వాడి కేంద్రానికి ఆయా,టీచర్‌ను ఏర్పాటు చేస్తే వారు మాత్రం విధులకు సమయపాలన లేకుండా వస్తూ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుంటే సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.. ఇది ఎక్కడో కాదు కలసపాడు మండలంలోని మహానంది పల్లె గ్రామంలో మంగళవారం అంగన్వాడీ కేంద్రాన్ని నేటి దినపత్రిక సూర్య ప్రతినిధి సందర్శించగా సమయం ఉదయం 10 గంటలు దాటుతున్న అక్కడి అంగన్వాడి టీచర్ విధులకు రాలేదు.. ..మిగతా 2పేజీలో

## రమ్య పెసరరకం విత్తనాలతో నాణ్యమైన దిగుబడులు

### వ్యవసాయ శాఖ ఏవో రాజు



**తొండూరు, మేజర్‌న్యూస్:** విత్తనాలతో నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారి రాజు రైతులకు మంగళవారం సూచించారు. తొండూరు మండలం గోటూరు గ్రామంలో రైతు నిమ్మకాయల వీరారెడ్డి పులివెందుల శ్రీ గురు బాలాజీ రైతు డిపో నుంచి సిద్ధార్థ సీడ్స్ కంపెనీ వారి రమ్య పెసర రకం విత్తనాలను తీసుకొచ్చి పంటను సాగు చేశాడు. ఈ పంటను మంగళవారం ఏవో రాజు రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రకం పెసర పంట 70 నుంచి 80 రోజుల్లో వస్తుం దని, కాయ పరిమాణం పెద్దదిగా ఉండి 16 నుంచి 17 గింజలు వస్తాయ న్నారు. పంట దిగుబడి 8 నుంచి 12 క్వింటాళ్లు దిగుబడి వస్తుందని చెప్పారు కార్యక్రమంలో రైతులు,వ్యవసాయ సిబ్బంది,సిద్ధార్థ సీడ్స్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## చాంద్ భాషా కుటుంబాన్ని పరామర్శించిన తూగుట్ల మధు

### రూ. 20 వేలు ఆర్థిక సాయం, పిల్లల చదువు బాధ్యత



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని నాలుగో వార్డ్, పాత గవర్నమెంట్ హాస్పిటల్స్ సమీపంలో నివాసముంటున్న షేక్ చాంద్ బాషా డ్రైవర్ గా పని చేస్తూ జీవనం సాగిస్తూ ఉండేవాడు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి మంగళవారం వారి నివాసం వద్దకు వెళ్లి ఆ కుటుంబాని పరామర్శించి, మీకు అన్ని విధాల అండగా ఉంటామని.హామీ ఇచ్చారు. అలాగే చాంద్ బాషా భార్య షేక్ భానుకు 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు, అలాగే చాందు కుమారు డు పీర్ మహమ్మద్ ని పదో తరగతి వరకు చదివించే బాధ్యత ఆయన తీసుకున్నారు. అలాగే ప్రభుత్వం నుంచి ఏమైనా సహాయం అందిస్తామని కూడా వారికి ఈ సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఓబుల్ రెడ్డి, బాలుడు, రాజశేఖర్, జగన్, నాగరాజు, ఓబన్న, నాగలక్ష్మమ్మ ,నరసింహుడు, బాబా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

(మొదటి పేజీ తరువాయి)

మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి రోగులకు ఎక్కువ సంఖ్యలో వస్తుంటారని వైద్యులు అందుబాటులో ఉండి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని రాష్ట్రంలోనే నెంబర్ వన్ ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నామన్నారు.ఆసుపత్రిలోని అన్ని విభాగాలలో కావలసిన పరికరాలు సమకూర్చి అభివృద్ధి చేయడం జరుగుతుంద న్నారు. ఆసుపత్రిలో ఉన్న జనరేటర్స్ కు తన సొంత నిధులతో డీజిల్ సరఫరా చేస్తానని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులకు చాలా వరకు పేదవాళ్లు వస్తుంటారని దేవుడు తర్వాత దేవుడిగా భావించే డాక్టర్లు అందరూ పేదవారి పట్ల మానవతా దృక్పథంతో మంచి వైద్య సేవలు అందించి ప్రభుత్వ ఆసుపత్రులలో మంచి వైద్యం అందుతుంది అనే నమ్మకాన్ని ప్రజలలో కల్పించాలన్నారు. ఆసుపత్రిలో ఎటువంటి చిన్న సమస్య వచ్చిన వెంటనే తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చునన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆసుపత్రి అభివృద్ధిపై పలు అంశాలను వైద్యులు, సిబ్బందితో సుదీర్ఘంగా సమీక్షించి దిశా నిర్దేశం చేశారు.

## జనవరి 23, 24, 25 తేదీలలో "షుభే ఆంధ్రాకే ఖురానోకా దీనీ ఇజ్తెమా"

(మొదటి పేజీ తరువాయి)

మైనారిటీ శాఖ మంత్రి,జిల్లా కలెక్టర్,ఎస్ పి, కమలా పురం శాసన సభ్యులు కమిటీ సభ్యులు, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమీక్ష లో డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడు,కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి,కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, ఏపి ఐఐసి జెడ్ఎం శ్రీనివాస మూర్తి,డిపివో రాజ్యలక్ష్మి, ఏపీఎస్పీడిసిఎల్ ఎస్.ఇ. రమణ,ఆర్ డబ్ల్యు ఎస్.ఇ. ఏడుకొండలు, ఆర్ అండ్ బి ఎస్.ఇ. చంద్ర శేఖర్, నాయకులు బిటెక్ రవి,అమీర్ బాబు, తదితర అధికారులు, కమిటీ కార్యవర్గ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ఎస్.సవిత మాట్లాడుతూ మైనార్టీ సోదరులు నిర్వహిస్తున్న ఇస్తేమా కార్యక్రమంను మైనార్టీ సోదరులు ఎంతో నిజాయితీగా, సేవాభావంతో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని,ఇది చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ కలిసి చేసుకునే అతి పెద్ద మైనార్టీ పండుగ గా ఈ ఇస్తేమా ఉంటుందన్నారు. రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైనారిటీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు.మూడు రోజులు పాటు జరిగే ఇస్తేమా కార్యక్రమానికి ఆంధ్రా, తెలంగాణ నుండి కూడా పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు రావడం జరుగుతుం దన్నారు. ముఖ్యంగా ఇస్తేమా కార్యక్రమానికి సంబంధించి రోడ్ మ్యాపు, త్రాగునీరు, విద్యుత్, మెడికల్,ట్రాఫిక్, బందోబస్తు,ఫైర్ సేఫ్టీ, బ్యారికేట్స్ వంటి తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఇస్తేమా కార్యక్రమం ప్రశాంత వాతావరణం లో జరగడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు అనంతరంజిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ఇస్తేమా కార్యక్రమ నిర్వహణకు ఇది వరకే తీసుకున్న నిర్ణయం ప్రకారం అందరూ అంగీకరించిన ప్రణాళిక ను అను సరించి వివిధ రకాల పనులను చేపట్టడం జరిగిందని,ఈ పనులు దాదాపుగా పూర్తయ్యాయని మిగిలిన పనులను బుధవారం లోపు పూర్తి దశకు చేరుకునే స్థితిలో ఉన్నాయన్నారు ముఖ్యంగా ఏపీఐఐసీ ఆధ్వర్యంలో రోడ్డు పనులు, ఆర్?డబ్ల్యుఎస్ ద్వారా త్రాగునీటి సరఫరా, ట్రాన్స్కో ద్వారా విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా కమిటీకి సహకారంగా వైద్య ఆరో గ్య శాఖ ఆధ్వర్యంలో 4 తాత్కాలిక ఆసుపత్రులు, 4 అంబులెన్సులు ఏర్పాటు చేసి,డాక్టర్లు అందుబాటు లో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలి పారు.అలాగే తాత్కాలిక మరుగుదొడ్ల నిర్వహణ తో పాటు భద్రత కోసం సీసీ



కెమెరా లను కూడా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లా ఎస్పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ ఇస్తేమా కార్యక్రమ నిర్వాహ కులతో పోలీస్ శాఖ సమన్వయంతో సెక్యూరిటీ సేఫ్టీ ప్లాన్‌ను రూపొం దించడం జరిగింది. ఇందులో ట్రాఫిక్ సెక్టార్ నుంచి రూట్ క్లియరెన్స్ వరకు సెక్టర్ వారీగా విభజించి ప్రణాళిక అమలు చేయబడుతుందన్నారు.. సమావేశం నిర్వహించే ప్రాంతాన్ని భద్రత మరియు సురక్షిత దృష్టి కోణంతో నిర్వహించడంతో పాటు, పార్కింగ్ స్థలాలను కూడా పూర్తిగా ఎంపిక చేయడం జరిగిందని, అదే విధంగా కంట్రోల్ రూమ్?ను ఏర్పాటు చేసి, క్రౌడ్ మేనేజ్‌మెంట్ ప్లాన్‌ను అమలు చేస్తామని తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ నందు ట్రాన్స్కో, వైద్య ఆరోగ్య శాఖ, ఫైర్ డిపార్ట్?మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అందు బాటులో ఉంటారని తెలిపారు. కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ... కమలాపురం నియోజకవర్గ పరిధిలో ఇస్తేమా కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషమని, ఈ కార్యక్రమ నిర్వహణలో ఎక్కడ కూడా ఎలాంటి అవంచానీయ సంగటనలు జరగ కుండా ఎవరికి అంతరాయం జరగకుండా అన్ని ఏర్పాట్లను చేస్తున్నామన్నారు.కలెక్టర్ గారు సంబంధిత అధికారులతో కమిటీ ఏర్పాటు చేశారని,నేను కూడా అందుబాటులో ఉంటాము అని, గౌ.ముఖ్యమంత్రి గారి తరఫున నుండి మాకు ఆదేశాలు అందాయన్నారు. ఈ కార్యక్రమాన్ని మా కమలాపురం నియోజక వర్గంలో ఏర్పాటు చేసిన కమిటీ వాళ్ళ అందరికి కూడా ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి)



పలుకుతూ ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఆర్యవైశ్య నాయకులు మాట్లాడుతూ అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్లు తలిశెట్టి రమేష్,ఆర్యవైశ్య అధ్యక్షులు గ్రంధి నాగ సత్యనారాయణ గుప్తా, పప్పిశెట్టి సుబ్రహ్మణ్యం, ఏఎంసి చైర్మన్ గన్నే సుబ్బనరసయ్య నాయుడు, పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం,మండల అధ్యక్షులు మేడికొండ రవికుమార్ నాయుడు, మాజీ మండల అధ్యక్షులు బాపనయ్య నాయుడు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి ఎస్కే కరీమ్,ఆర్యవైశ్య నాయకులు,పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రాలపై పర్యవేక్షణ లోపమా..?

(మొదటి పేజీ తరువాయి)

సరైన సమయంలో పాఠశాలకు చేరుకొని వారు విధులు నిర్వహించవలసిన అవసరం ఎంతైనా ఉంది. అక్కడ ఉన్నది కేవలం 6 మంది విద్యార్థులు మాత్రమే వారికి కూడా విద్యాబుద్ధులు నేర్పించడంలో నిర్లక్ష్యం వహించ డంపై పలువురు మండిపడుతున్నారు. ఇది కేవలం ఒక మహానంది పల్లె కాదు ఇలా మండలంలో కొన్ని అంగన్వాడి కేంద్రాలలో పిల్లలు లేకపోవడం ఒకవేళ పిల్లలు ఉన్నా ఆయా మాత్రమే వచ్చి విధులు నిర్వహించడం అంగ న్వాడీ టీచర్లు నామమాత్రంగా విధులు నిర్వహించడం జరుగుతున్నాయని పలు బహిరంగ ఆరోపణలు వినపడుతున్నాయి. ఈ విధమైనటువంటి నిర్ల క్ష్యం జరుగుతున్న సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల వారికి ఏమైనా నెలసరి ముడుపులు ఏమైనా చెల్లుతున్నాయా అనేటువంటి ఆరోపణలు వినపడుతున్నాయి.. ఏది ఏమైనా జిల్లా ఉన్నతాధికారులు అంగన్వాడీ కేంద్రాల పై దృష్టి సారిస్తే పేద బడుగు బలహీన వర్గాల విద్యా ర్థుల అభివృద్ధికి ఎంతో తోడ్పడవచ్చు అని పలువురు కోరుతున్నారు. మండల నియోజవర్గ స్థాయి అధికారులు మాత్రం వారిపై సరైన శ్రద్ధ పెట్టక పోవడంతోనే విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. చూద్దాం విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నటువంటి అంగన్వాడీ టీచర్లపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే..


## పాస్ పోర్టు పోయినది

వైయస్సార్ జిల్లా , అట్లూరు మండలం, దిన్నెమీదపల్లి, మన్యం వారి పల్లి గ్రామానికి చెందిన చాట్ల యల్లయ్యకు చెందిన C4303102 నంబరు గల పాస్ పోర్టు పోయినది Date of issue : 15/10/2024, Date of Expiry : 14/10/2034, Vijayawada , Old Passport Number N8637370 Date of issue: 07/04/2016 Kuwait, దొరికినచో కింది అడ్రస్ కు తెలుపగలరు

**అడ్రస్:** చాట్ల యల్లయ్య S/O: యల్లయ్య చాట్ల 2/86-B, మన్యం వారి పల్లి, అట్లూరు మండలం, వైయస్సార్ జిల్లా - ఆంధ్ర ప్రదేశ్, 516501, సెల్: 7989734865.

## పాస్ పోర్ట్ పోయినది

వలిపి ఆంజనేయులు తండ్రి వలిపి వెంకటేశు టీ చాకిబండ గ్రామం మరియు పోస్ట్ చిన్నమండెం మండలం అన్నమయ్య జిల్లా ఏ.పి. వలిపి ఆంజనేయులు అని పేరు గల పాస్ పోర్ట్ నెంబర్ E4972291 నెంబరు గల పాస్ పోర్ట్ చిన్నమండెం బస్టాండులో చాకిబండ గ్రామమునకు పోవుటకు వేచి ఉండగా చిన్నమండెం బస్టాండులో నా పాస్ పోర్ట్ పోయినది. ఎవరికి అయిన పాస్ పోర్టు దొరికినచో ఈ క్రింది నెంబరు కు తెలియజేయగలరు. ఫోన్ నెం. 8688639684.

# బాల్య వివాహముక్త్ భారత్

పీలేరు మేజర్ న్యూస్ : పీలేరు మెయిన్ స్కూల్ నందు స్త్రీ మరియు శిశు సంక్షేమ సాధికారత అధికారిని కె. హైమావతి అధ్యక్షతన భేటీ బచావో బేటి పడావో మరియు బాల్య వివాహముక్త్ భారత్ అను కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా 18 సంవత్సరాలు అమ్మాయిలకు 21 సంవత్సరాలు అబ్బాయిలకు నిండిన తర్వాత వివాహం చేసుకోవాలి ముఖ్యంగా ఆడబిడ్డను కాపాడుకోవాలి బాగా చదివించికొవాలని, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 మరియు ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181 గురించి వివరించడం జరిగిందని, ఆడపిల్లలకు చిన్న వయసులో పెళ్లిళ్లు చేసుకోవడం వల్ల జరిగే అనర్థాల గురించి మరియు సోషల్ మీడియా ద్వారా పిల్లలకు జరిగే నష్టాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ సాధికారత అధికారిని అన్నమయ్య జిల్లా కే హైమావతి మేడం మరియు సిడిపిఓ రాజమ్మ మరియు పాఠశాల హెడ్మాస్టర్ జైపాల్ రెడ్డి మరియు సూపర్వైజర్లు స్వరూప, స్వర్ణ మరియు అక్కయమ్మ కె.వి పల్లి సూపర్వైజర్లు కలకడ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

**- మదనపల్లిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై పోలీసుల స్పెషల్ డ్రైవ్**



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణంలోని ప్రధాన రహదారులపై ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించి,వాహనాల రాకపోకలను సుగమం చేసేందుకు జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు మంగళవారం ప్రత్యేక తనిఖీలు (స్పెషల్ డ్రైవ్) నిర్వహించారు.మదనపల్లి పట్టణం సీటీఎం రోడ్డులోని టౌన్ బ్యాంక్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ఈ తనిఖీలు చేపట్టారు.ట్రాఫిక్ సీఐ ఎస్.గురునాథ్,ఎసచవతీతీచ గాయత్రి ఆధ్వర్యంలో 10 మంది సాయుధ పోలీసులు మరియు ట్రాఫిక్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.రోడ్లపైకి చొచ్చుకొచ్చిన షాపుల బోర్డులను తొలగించి,ఫుట్?పాత్?లను ఆక్రమించకూడదని వ్యాపారస్తులను గట్టిగా హెచ్చరించారు.ద్విచక్ర వాహనదారులు,ఆటో డ్రైవర్లు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,లైసెన్స్ మరియు సరైన పత్రాలు కలిగి ఉండాలని అవగాహన కల్పించారు.నో-పార్కింగ్ జోన్లలో వాహనాలు నిలిపిన వారికి ఫైన్ (జరిమానా) విధిస్తూ,నిర్దేశించిన పార్కింగ్ స్థలాల్లోనే వాహనాలు ఉంచాలని సూచించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రజలు,వ్యాపారస్తులు పోలీసులకు సహకరించాలని కోరారు.నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# మిట్స్ యూనివర్సిటీతో ఆరన్ సైంటిఫిక్ అవగాహన ఒప్పందం



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీతో మదనపల్లికి చెందిన ఆరన్ సైంటిఫిక్ వారు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు (ఎంఓయూ) కళాశాల ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.ఈ ఒప్పందము ద్వారా మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు పరిశోధన అవకాశాలు,ఇంట్రెన్షిప్,సాంకేతిక అవసరాలు,నిపుణుల ద్వారా వర్క్షాప్ నిర్వహణ చేయడంతోపాటు ఇంట్రెన్షిప్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం,సర్టిఫికెషన్ ప్రోగ్రాం మొదలైనవి ముఖ్య అంశాలుగా ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన అన్నారు.విద్యార్థులకు 4 వారాల నుండి 6 వారాలు మరియు ఫైనల్ ఇయర్ విద్యార్థులకు 4 వారాలు నుండి 6 నెలల వ్యవధిలో ఇంటర్న్ షిప్ ఉంటుందని,శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ అవగాహన ఒప్పంద కార్యక్రమంలో ఆరన్ సైంటిఫిక్ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్,మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ రిజిస్టార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్,ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామ్ నాథన్,డీన్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ దీపాంక్ రాయ్,డీన్ స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్,డాక్టర్ చంద్రప్రకాష్ గుప్తా,అసిస్టెంట్ డైరెక్టర్ అండ్ ఇండస్ట్రీ రిలేషన్ ఆఫీసర్ బాలాజీ,మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఎస్.భాస్కరన్ పాల్గొన్నారు.

# కార్మికులు సమస్యలు, కోవిడ్ కార్మికుల మూడు నెలలు జీతాలు చెల్లించాలని సిఐటియు ధర్నా!!



**రాజంపేట మేజర్న్యూస్:** రాజంపేట మున్సిపల్ కార్మికులు దీర్ఘకాలికంగా పరిష్కరించలేదని, కోవిడ్ కార్మికులకు, గత మూడు నెలలు నుండి జీతాలు చెల్లించలేదని, మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేసి, మున్సిపల్ కమిషనర్ ఎస్,లక్ష్మీకర్కి వినతి పత్రం సమర్పించారు. ధర్నాకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సిహెచ్ చంద్రశేఖర్, మాట్లాడుతూ, కోవిడ్ కార్మికులకు గత మూడు నెలల నుండి జీతాలు చెల్లించలేదని, క్రిస్మస్ కు, సంక్రాంతి పండుగలకు, పస్తులు ఉండాల్సి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. గత మూడు సంవత్సరాల నుంచి మున్సిపల్ కార్మికులకు, సబ్బులు, నూనెలు, షూస్, చెప్పులు, యూనిఫార్మ్, బ్లౌజులు, ఇలాంటి రక్షణ పరికరాలు అందించలేదని ఆరోపించారు. గత ఏడాదిలో ఇచ్చిన రైన్ కోట్స్ నాసిరకం ఇచ్చారన్నారు. అదేవిధంగా, మునిసిపల్ జనాభా పెరుగుదలకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని కోరారు. ఇప్పటికే రిటైర్మెంట్ అయిన వారు, చనిపోయిన వారు 20 మంది దాకా తగ్గారన్నారు. వారి కుటుంబంలో వారికి, కోవిడ్ కార్మికులను ఆ స్థానంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆప్కాస్ కార్మికులకు 18000 21,000 ఇస్తుంటే, కోవిడ్ కార్మికులకు మాత్రం 15000 చెల్లిస్తున్నారని ఇది చాలా అన్యాయం అన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. ఈఎస్ఐ, హెల్త్ కార్డులు లేక కార్మికుల ఇబ్బంది పడుతున్నారు అన్నారు. ఒంగోలు మున్సిపల్ వర్కర్ విజయమును అక్రముగ తొలగించి, తప్పుడు కేసులు పెట్టడం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారు, కోవిడ్ కార్మికుల వేతనాలు త్వరలో చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఇతర సమస్యలు బోర్డులోపెట్టి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్, జిల్లా కార్యదర్శి, పివి రమణ, కాకమూరి ప్రసాదు, ఎంవి రమణ, డి. లక్ష్మీదేవి, ఎం. మధు, సిహెచ్ నరసింహులు, బి. నర్సయ్య సుబ్రహ్మణ్యం, ధనమ్మ, కోనయ్య, జి పెంచలయ్య, ఎమ్మెస్ రాణి తదితరులు పాల్గొన్నారు.

# పవిత్ర ఉమ్రా యాత్రను పూర్తి చేసుకున్న పఠాన్ ఖాదర్ ఖాన్



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : పవిత్ర ఉమ్రా యాత్రను ఏపీ హజ్ కమిటీ డైరెక్టర్ పఠాన్ ఖాదర్ ఖాన్ దిగ్విజయంగా పూర్తిచేశారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ త్వరలో ప్రారంభమయ్యే హజ్ యాత్ర సందర్భంగా భారత్ నుండి వచ్చే హజ్ యాత్రికుల సౌకర్యాల దృష్ట్యా మక్కా నగరంలోని అజీజియా ప్రాంతంలో భారత్ ప్రభుత్వ ఆధ్వర్యంలో కేటాయించబడిన హజ్ భవనాలను స్వయంగా సందర్శించి పరిశీలించడం జరిగిందన్నారు.ఈ పరిశీలనలో భాగంగా అక్కడ ఉన్న భవనాల ప్రస్తుత పరిస్థితి,మౌలిక సదుపాయాలు,వసతి ఏర్పాట్లు,పరిసర ప్రాంతాల సౌకర్యాలు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించామన్నారు. భారత్ ప్రభుత్వం ద్వారా హజ్ భవనాలు కేటాయించబడుతున్న నేపథ్యంలో వాటిలో ఉన్న వాస్తవ పరిస్థితులను పూర్తిగా గమనించి,ఈ వివరాలను రాష్ట్ర న్యాయ - మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎం.ఏ.షరీఫ్ సాబ్,అలాగే రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హాజీ హసన్ బాషాకి సమగ్రంగా తెలియజేశామన్నారు.అదేవిధంగా,హజ్ యాత్రికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన అంశాలపై కూడా సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు మరియు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఆయన వెల్లడించారు.పవిత్ర ఉమ్రా యాత్ర పూర్తి చేసుకోవడం తన పూర్వజన్మ సుకృతమన్నారు.

# నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ను ఆవిష్కరించిన కలకడ తహసిల్దార్, సిఐ




కలకడ మేజర్ న్యూస్: పీలేరు నియోజకవర్గం మండల కేంద్రమైన కలకడలో నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను మంగళవారం ఉదయం మండల రెవెన్యూ అధికారి మహేశ్వరి బాయ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ బి లక్ష్మన్న విడివిడిగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవనిర్మాణం, సామాజిక భద్రత, అవినీతి నిర్మూలన,అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించి వెలుగులోనికి తెచ్చి పాటకులకు అందిస్తున్నది పత్రికలు మాత్రమే అని వారు తెలిపారు. రాష్ట్రస్థాయిలోనే కాక దేశస్థాయిలో ఈ పత్రికలే లేకుండా ఉంటే రాజకీయ నాయకులతోపాటు ఇతరులు ఎప్పుడు అమ్మేసే వారని,విషయాలన్నీ వెలుగులోకి తెస్తున్నది పత్రికలు మాత్రమేనని ప్రత్యేకించి నేటి దినపత్రిక సూర్య బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తమ వంతు కృషి చేస్తున్నది సూర్య పత్రిక మాత్రమే అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రెడ్ బుక్ రాజ్యాంగంతో ఏపీలో ప్రజాస్వామ్యానికి ముప్పు

**వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ వెల్లడి - అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు**



నిమ్మనపల్లె,మేజర్ న్యూస్ : రాజంపేట పార్లమెంటు సభ్యులు పివి మిథున్ రెడ్డిపైన పెట్టి అక్రమ కేసుల నేపథ్యంలో కోర్టులో బెయిల్ మంజూరయిన నేపథ్యంలో ఆయా ఆలయాలలో మొక్కులు తీర్చుకోవడం జరుగుతుందని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.మంగళవారం మదనపల్లె నియోజకవర్గం నిమ్మనపల్లె అభయాంజనేయ స్వామి ఆలయంలో స్థానిక వైసిపి నాయకులతో కలిసి మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.నిస్సార్ అహమ్మదుతోపాటు పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని కూటమి ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలని,రెడ్ బుక్ రాజ్యాంగం కాదు,సుపరిపాలన కావాలని కోరుకున్నారు.పివి మిథున్ రెడ్డి పేరుమీద అర్చనలు నిర్వహించి,మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంపి మిథున్ రెడ్డిపైన అక్రమంగా మద్యం కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరిగిందని వివరించారు.ఆ సమయంలో త్వరగా బెయిల్ మంజూరు కావాలని,అక్రమ కేసుల నుండి బయటపడాలని కోరుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఆలయాలలో మొక్కుబడులు చేయడం జరిగిందన్నారు.బెయిల్ మంజూరు అయిన తరువాత ఆయా ఆలయాలలో మొక్కులు తీర్చుకోవడం జరుగుతోందన్నారు.లేని లిక్కర్ స్కాం సృష్టించి ఎంపీ మిథున్ రెడ్డిపై అక్రమ కేసులు బనాయించడం దురదృష్టకరమని,న్యాయస్థానం బెయిల్ మంజూరు చేయడం వైసిపి నాయకులు,కార్యకర్తలలో సంతోషం నింపిందని అన్నారు.?మరోవైపు కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాన్ని నడిపిస్తోందని ఆరోపించారు.?సుపరిపాలన అందించే విధంగా కూటమి పాలకులకు కనువిప్పు కలిగించాలని అభయాంజనేయ స్వామిని కోరుకోవడం జరిగిందన్నారు.?గ్రామస్థాయి కమిటీలు ఏర్పాటు ద్వారా పార్టీ బలోపేతం చేయడానికి పార్టీ అధిష్టానం దృష్టి సారించిందని వెల్లడించారు.ప్రతి మండలంలో ప్రతి ఐదు గ్రామ పంచాయతీలకు ఒక పరిశీలకులు,నియోజకవర్గ స్థాయిలో మరో పరిశీలకులు ఏర్పాటు చేసి,పార్టీ కోసం కష్టపడే వారిని ఎంపిక చేయడం జరుగుతోందని వివరించారు.ఈ కార్యక్రమంలో రెడ్డిశేఖర్ రెడ్డి,జయప్రకాష్ రెడ్డి,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,శశిధర్ రెడ్డి,బి.శ్రీనివాసులు రెడ్డి,శంకరయ్య,దావూద్ ఖాన్,పొట్టు రమణ,రవితేజ,చెన్నకృష్ణ,నరసింహరాజు,హోటల్ రఫీ,రెడ్డి శివకృష్ణ,ముకాసిద్,షరాఫత్ వైయస్సార్ సిపి నాయకులు పాల్గొన్నారు.

## రబి కాలం పంటలు.రైతులు పంట నమోదు చేసుకోండి

### వ్యవసాయఅధికారి అమర్నాథ్ రెడ్డి




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రబీ సీజన్లో సాగు చేసిన పంటలకు రైతులు పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఇడమడక గ్రామంలో జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ రబి కాలం లో సాగు చేసిన పంటలను పంట నమోదు చేసుకోవాలని. తద్వారా మద్దతు ధరతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పుడు పంటను అమ్ముకునే వీలు కలుగుతుందని కావున రైతులందరూ పంట నమోదు చేసుకోవాలని అలాగే పంటలకు అధిక మోతాదులో యూరియా వాడుతున్నారని అలా వాడడం వల్ల పంటలకు చీడపీడలు మరియు తెగుళ్ల ఎక్కువ అవుతాయని ఆయా పంటలకు సరిపడా యూరియా వాడవలనని ఎరువుల సమతుల్యం పాటించవలసిందని భాస్వరము పొట్టష్ కూడా పైర్లకు అవసరమవుతాయని తెలియజేశారు ముఖ్యంగా పొటాష్ రైతులు పైర్లకు చాలా తక్కువ మరియు వాడడం లేదని పొటాష్ వాడడం ద్వారా పంటకు రోగ నిరోధక శక్తి ఇచ్చి పంట నాణ్యతగా మరియు అధిక దిగుబడిని ఇస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు మమత ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## లోక కల్యాణం కోసం ఆత్మార్పణం చేసిన త్యాగమూర్తి శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** సమాజ శ్రేయస్సు కోసం, ధర్మ రక్షణ కోసం అహింసా మార్గంలో అగ్ని ప్రవేశం చేసిన త్యాగమూర్తి శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం అమ్మవారికి జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఘన నివాళులు అర్పించారు. ఎస్పీ అమ్మవారి చిత్రపటానికి పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో అంజలి ఘటిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆత్మార్పణ వెనుక ఉన్న పురాణ విశిష్టతను, ఆమె త్యాగాన్ని కొనియాడారు.పురాణాల ప్రకారం, పార్వతీ దేవి పరమశివుడిని వివాహం చేసుకోవడానికి కన్యగా ఉండి ఘోర తపస్సు చేశారు. అయితే లోక కంటకుడైన బాణాసురుడిని సంహరించడం కోసం తన తపస్సు పూర్తి కాకముందే, భక్తుల కోరిక మేరకు శివకళ్యాణం జరగకుండా ఆగిపోయి, అమ్మవారు కన్యా రూపంలోనే ఉండిపోయారని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి కె.ప్రకాష్ బాబు , అదనపు ఎస్.పి (ఎ.ఆర్) బి.రమణయ్య , స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్ , కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు , పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని అమ్మవారికి నివాళులర్పించారు.

## దువ్వూరులో ఘనంగా శ్రీ వాసవి ఆత్మార్పణ మహోత్సవం

### కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు
### ఆర్యవైశ్య కమిటీ అధ్యక్షులు అరవేటి సుబ్బారావు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరులో వెలసిన శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో మంగళవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ మహోత్సవంను ఘనంగా భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించినట్లు ఆర్యవైశ్య కమిటీ మండల అధ్యక్షులు అరవేటి సుబ్బారావు, ఆలయ అర్చకులు గొల్ల పిన్ని నరసింహ మూర్తి శర్మ తెలిపారు, మాఘ శుద్ధ విదియ పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం 6 గంటలకు అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం ఉదయం 8 గంటలనుంచి ప్రత్యేకంగా వివిధ కార్యక్రమాల నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ మహోత్సవం సందర్భంగా ఆలయాన్ని పుష్పాలతో సుందరంగా అలంకరించడంతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు గొల్లపిన్ని లక్ష్మీ నరసింహమూర్తి శర్మ తెలిపారు, ఈ మహోత్సవానికి అందరూ ఈ పవిత్ర కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల్లోని ఆర్యవైశ్య సభ్యులతో పాటు ఇతరులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. మధ్యాహ్నం వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆర్యవైశ్య సభ్యులుకొందరు అన్నదాన కార్యక్రమం తమ సొంత నిధులతో ఏర్పాటు చేశారు.

## దోమలతో అప్రమత్తంగా ఉండాలి

### డాక్టర్ పి.ఓబులేసు



**చాపాడు మేజర్‌న్యూస్:** మండలంలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లక్ష్మీపేట సచివాలయంలోని వీరభద్రాపురం గ్రామంలో దోమల నివారణ చర్యలలో భాగంగా రసాయనిక మందులను సైపనో ట్రియాన్ ప్రతి ఇంటికీ పిచికారి చేసినట్లు నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి.ఓబులేసు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం డాక్టర్ ఓబులేసు మాట్లాడుతూ గ్రామంలో అంటూ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంటి చుట్టుపక్కల ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు పెరగకుండా చూసుకోవాలని, ఇళ్ల వాకిళ్ళు, కిటికీలకు మెష్ బిగించుకోవాలని, ప్రజలు దోమతెరలు వాడాలని డాక్టర్ ఓబులేసు పిలుపునిచ్చారు. గ్రామంలో ఉచిత వైద్య పరీక్షలు, వైద్య శిబిరం ఏర్పాటు చేసి మందికి మందులను పంపిణీ చేశారు. అంతకు ముందు అల్లాడు పల్లె సచివాలయం సందర్శించి అక్కడ రికార్డ్స్, రిజిస్టర్‌లు. అక్కడి సిబ్బందికి సలహాలు సూచనలు డాక్టర్ ఓబులేసు ఇచ్చి, ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి యం. రాఘవయ్య , సూపర్ వైజర్ ప్రసాద్, యం ఎల్ హెచ్ పి లు రాజరాజేశ్వరి , సుమలత, ఎ ఎన్ యం లు అంజనమ్మ, కీర్తీ దాయిని, ఆశా కార్యకర్తలు నరసమ్మ, రూపకళ, ప్రజలు పాల్గొన్నారు.

## 10 ఏళ్లకే ఫుల్ టికెట్ కొడుతున్న ఆర్టీసీ అధికారులు




**పులివెందుల మేజర్‌న్యూస్:** ఆర్టీసీలో ప్రయాణించే ఐదేళ్ల నుంచి 11 సంవత్సరాల 11 నెలలు ఉన్న వారికి కూడా అఫ్ టికెట్ కొట్టాల్సి ఉంది. కానీ ఆర్టీసీ బస్సుల్లో కండక్టర్లు మాత్రం పది సంవత్సరాలు ఉన్న పిల్లలకే ఫుల్ టికెట్ కొడుతున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 12 సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత ఆర్టీసీ బస్సులో ప్రయాణించే పిల్లలకు ఫుల్ టికెట్ కొట్టాలి. ఆర్టీసీలో పిల్లలకు 10 సంవత్సరాలు ఉన్న వారికి కూడా కండక్టర్లు ఫుల్ టికెట్ కొడుతున్నారు ఇదేమిటని అడిగితే పిల్లలకు 12 సంవత్సరాల పూర్తయి ఉంటాయి అందువల్లే ఫుల్ టికెట్ కొడుతున్నాం ఎవరితో చెప్పుకుంటే చెప్పుకోండి అంటూ ప్రయాణికులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రొద్దుటూరు నుంచి పులివెందులకు వస్తున్న ప్రయాణికుడు తమ పిల్లవానికి 10 సంవత్సరాలు మాత్రమే ఉన్నాయి అన్నా కూడా ఫుల్ టికెట్ కొట్టడంతో ప్రయాణికుడు కండక్టర్తో వాగ్వేదం పడ్డాడు. ఈ విషయాన్ని డిపో మేనేజర్‌కు తెలియజేయగా ఆయన సగం డబ్బులు తిరిగి ప్రయాణికుడికి చెల్లించారు. ఈ విషయంపై డిఎం ప్రేమ్ కుమార్ వివరణ కోరగా 12 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఆర్టీసీలో ఫుల్ టికెట్ తీసుకోవాలన్నారు. 11 సంవత్సరాల 11 నెలల ఉంటే మాత్రం హాఫ్ టికెట్ చెల్లించాలన్నారు.

## 22న గుండె సంబంధిత వైద్యులు రాక

**వేంపల్లె , మేజర్‌న్యూస్:** ఈనెల 22వ తేదీన ప్రముఖ కార్డియాలజీస్ట్ వైద్యులు డాక్టర్ ఎన్.శ్రావణ్ కుమార్ రెడ్డి వేంపల్లెకు రానున్నట్లు డాక్టర్ బాషా హాస్పిటల్ సిబ్బంది తెలిపారు. కడప నగరంలోని వేదాంత హాస్పిటల్ కి చెందిన ప్రముఖ వైద్య నిపుణులు గుండె సంబంధిత వ్యాధులపై వైద్య సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. దీంతో పాటు ఇసిజీ, 2డి ఇకో సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు డాక్టర్ అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు. మరిన్ని సమాచారం కోసం స్థానిక బాషా హాస్పిటల్ సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

## ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

### ఏపీజీబీ మేనేజర్ నాగేశ్వరరావు




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు అధ్వర్యంలో చల్లబసాయపల్లె, గుడిపాడు గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఆర్థిక అక్షరాస్యత పై సదస్సు నిర్వహించడం జరిగింది. చక్కటి కళాజాత కార్యక్రమంతో వివిధ బ్యాంకు సేవలపై ఖాతాదారులకు చక్కగా వివరించడం జరిగింది. బ్యాంకు మేనేజర్ కొణిదెల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏపీజీబీ బ్యాంకు అందిస్తున్న ప్రధానమంత్రి జీవన జ్యోతి రూ,346 లతో సురక్ష భీమా యోజన రూ,20 లతో నాలుగు లక్షల వరకు ప్రమాద భీమా పొందే సౌకర్యం ఉందన్నారు. అలాగే అటల్ పింఛన్ యోజనతో అరవై సంవత్సరాల తర్వాత వెయి నుండి ఐదు వేలవరకు పింఛను పొందవచ్చున్నారు. అలాగే గృహ, విద్య, పంట, రుణాలు, బంగారు పై కూడా రుణాలు అందిస్తామన్నారు. పదేళ్లు పైబడిన పిల్లలకు జెడివై ఖాతాలు ప్రారంభించవచన్నారు.ఈ కార్యక్రమం లో బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ప్రశాంతి, ఫీల్డ్ ఆఫీసర్ సుధీర్ బాబు క్యాషియర్ శివ, బీసీ సుబ్బారాయుడు పాల్గొన్నారు.

# ఇస్తేమాకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**కడప క్రైమ్, మెజర్‌న్యూస్ :** కమలాపురం నియోజవర్గంలోని కొప్పర్తి వద్ద ఈనెల 23, 24, 25 తేదీలలో జరగనున్న 'ఇస్తేమా' కార్యక్రమం సందర్బంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని మిని కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎస్.పి పలు అంశాలపై పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఇస్తేమా కు పలువురు వి.ఐ.పి లు, పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు రానున్న నేపథ్యంలో ట్రాఫిక్ పరంగా ఎటువంటి అవాంతరాలు లేకుండా తీసుకోవాల్సిన ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, పార్కింగ్ ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఇస్తేమా కార్యక్రమం జరిగే పరిసర ప్రాంతాల్లో అత్యాధునిక డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచాలని, డ్రోన్ కెమెరాలను వేదిక వద్ద ఏర్పాటు చేయనున్న కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేసి నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. పోలీస్ అధికారులకు కేటాయించిన విధులను అప్రమత్తంగా ఉంటూ నిర్వర్తించాలన్నారు. ఇతర శాఖల అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుని తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.




సమావేశంలో అదనపు ఎస్.పి కె.ప్రకాష్ బాబు , ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య , స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్ , కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు, ఎస్.బి ఇన్స్పెక్టర్ లు ఈదురు బాషా, యు.సదాశివయ్య, సి.కె దిన్నె సి.ఐ బాల మద్దిలేటి, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఎ. మధు మల్లేశ్వర రెడ్డి, ఆర్.ఐ సోమశేఖర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పెదకరంపల్లెలో పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ



రాజంపేట రూరల్ మేజర్ న్యూస్ : రాజంపేట మండలం పెద్ద కారంపల్లి గ్రామపంచాయతీలో మంగళవారం ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు కార్యక్రమాలు నిర్వహించారు. రాజంపేట పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ వై.విజయ భాస్కరరావు ఆధ్వర్యంలో 1146 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు వేశారు. అలాగే 39 గేదెలకు నట్టల నివారణ మందులు తాపించారు. యదకురాని చూడు నిలవని ఆరు పశు వులకు అవసరమైన చికిత్సలు చేయడంతో పాటు 16 గేదెలకు చూడు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 84 పెద్ద పశువులకు వైద్యం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పశు యజమానులకు శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన కల్పించి, గేదెలకు , ఆవులకు 85% రాయితీపై బీమా, పశుసంవర్ధక శాఖ అమలు చేస్తున్న వివిధ రకాల సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. తదనంతరం రాజంపేట పశు సంవర్ధక శాఖ ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ కే ప్రతాప్ మాట్లాడుతూ ఈ పశువైద్య శిబిరాలలో పశువులకు ఉచిత పశువైద్య చికిత్సలలో గర్భకోశ వ్యాధులకు చికిత్సలు, వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరుగుతుందని ముఖ్యంగా జీవాలకు నట్టల నివారణ మందులు తాపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ చెర్లోపల్లి పశువైద్యాధికారిణి డాక్టర్ కే భాగ్యవతి, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ వరదయ్య, వెటర్నరీ అసిస్టెంట్లు గంగరాజు, ప్రియాంక, పవన్, రాజేంద్ర ,హరిబాబు పాల్గొన్నారు.

# టీఐసీఆర్‌పీలకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ




రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని ప్రకృతి వ్యవసాయ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ న్యాచురల్ ఫామింగ్ ఆధ్వర్యంలో టీఐసీఆర్?పీలకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ప్రకృతి వ్యవసాయ విస్తరణ, గ్రామ స్థాయిలో రైతుల అవగాహన పెంపు, సిబ్బంది నైపుణ్యాభివృద్ధి లక్ష్యంగా ఈ శిక్షణను నిర్వహిస్తు న్నారు. శిక్షణ ప్రారంభ సందర్భంగా జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకట మోహన్ పాల్గొని మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యతను వివరించిన ఆయన, భవిష్యత్తులో రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో దీని పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందవచ్చని, భూమి సారాన్ని కాపాడుతూ పర్యా వరణాన్ని సంరక్షించుకోవచ్చని తెలిపారు. టీఐసీఆర్?పీలు గ్రామ స్థాయిలో రైతులకు మార్గదర్శకులుగా వ్యవహరించా లని, తమ పరిధిలో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా ప్రాచుర్యంలోకి తీసుకురావాలని సూచించారు. రైతుల్లో సేంద్రియ సాగు పద్ధతులపై అవగాహన కల్పించడంలో టీఐసీఆర్‌పీల పాత్ర కీలకమని చెప్పారు. అలాగే ప్రకృతి వ్యవసాయంలో ఉపయోగించే జీవామృతం, బీజామృతం, ఘనజీవామృతం వంటి ఇన్‌పుట్ల ఉపయోగాలు, ప్రయోజనాలను వివరించారు.గ్రామ స్థాయిలో ప్రకృతి వ్యవసాయ సూత్రాలను రైతుల వరకు చేరవేయడం, రైతుల సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలు సూచించడం వంటి బాధ్యతలు టీఐసీఆర్‌పీలపై ఉన్నాయని తెలిపారు. రసాయన రహిత సాగు విధానాల ద్వారా భూమి సారం కాపాడటం, పంటల నాణ్యత పెంపు, పర్యావరణ పరిరక్షణ, ఉత్పత్తి వ్యయం తగ్గింపు, రైతుల ఆదాయం పెంపు వంటి అంశాలు ప్రకృతి వ్యవసాయంతో సాధ్యమవు తాయని పేర్కొన్నారు.
ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి సిబ్బంది మరియు టీఐసీఆర్?పీలు పాల్గొన్నారు.

# క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి

## 23 కోట్లతో క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణం- క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణం త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలి

## రాష్ట్ర రవాణా,యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ : రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు 23 కోట్లతో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణా పనులను మంగళవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇందులో భాగంగా 23 కోట్ల రూపాయలతో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి నందు క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణం పూర్తయితే రోడ్డు ప్రమాదాలకు గురైన క్షతగాత్రులకు ఇతర అత్యవసర వైద్య సేవలు అవసరమైన వారికి ఈ క్రిటికల్ కేర్ యూనిట్ ఎంతగానో ఉపయోగపడుతుంద న్నారు. క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ కు సూచించారు..ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, ఆస్పత్రి సిబ్బంది పట్టణ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీదేవి భూదేవి సమేతంగా శేష వాహనంపై ఊరేగింపు



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లిలో వెలసిన శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీవారు శ్రీదేవి భూదేవి సమేతంగా ఉదయం శేష వాహనం సాయంత్రం హంస వాహనంపై పురవీధుల్లో ఊరేగారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆగమ శాస్త్ర ప్రకారం శాస్త్రోక్తకంగా స్వామివారికి టీటీడీ ప్రధాన అర్చకులు కృష్ణస్వామి, రమేష్ స్వామి ల బృందం సుప్రభాత సేవ, ప్రత్యేక పూజలు, ధూప దీప నైవేద్యాలు సమర్పించి స్వామి శ్రీదేవి భూదేవి సమేతంగా మాడవీధుల్లో శేష వాహనం పై ఊరేగింపు నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని హంస వాహనంపై మంగళ వాయిద్యాలు, హరినామ సంకీర్తనలతో మాడవీధులతోపాటు కోసువారిపల్లి పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాదిగా భక్తజన సందోహం ఊరేగింపులో పాల్గొని స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు, గోవింద నామస్మరణ, చెక్కభజనలు, కోలాటాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది నగేష్, కృష్ణమూర్తి, మురళి భక్తులు పాల్గొన్నారు.

# పరీక్షలలో ప్రతి విద్యార్థి ప్రతిభ కనబరచాలి .. స్పెషల్ ఆఫీసర్ అమరనాథ్ రెడ్డి



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె ఆదర్శ పాఠశాలను మంగళవారం స్పెషల్ ఆఫీసర్ అమరనాథరెడ్డి సందర్శించి వంద రోజుల యాక్షన్ ప్లాన్ పరీక్షలో 20కి20 మార్కులు సాధించిన టెన్త్ క్లాస్ విద్యార్థి తులసీరామ్ భుజం తట్టి బేష్ పేరు నిలబెట్టావని ప్రశంసించారు.విద్యార్థుల విద్యా విధానంపై ఆరాతీసి వందరోజుల యాక్షన్ ప్లాన్ పరీక్షలలో విద్యార్థులు ప్రతిభ కనబరచడం పై సంతృప్తి వ్యక్తం చేసి టెన్త్ పరీక్షల్లో ఒక్కరు కూడా ఫెయిల్ కారాదని పట్టుదలతో చదవాలని ప్రోత్సహించారు. విద్యతోపాటు క్రీడలు, క్రమశిక్షణ, తల్లి,తండ్రి,గురువులను గౌరవించి చెడు అలవాట్లకు దూరంగా ఉండి వ్యక్తిగత పారిశుధ్యం, మొక్కల పెంపకం పై దృష్టి సారించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ఆయన వెంట ప్రిన్సిపల్ హేమంత్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

# సౌత్ ఇండియా స్థాయికి ఎంపికైన చిట్వేల్ విద్యార్థులు



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** పి.ఎం.శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్, చిట్వేల్ విద్యార్థులు సౌత్ ఇండియా రాకెట్రీ చాలెంజ్ 2026 పోటీలకు 9వ తరగతి చదువుతున్న ఆకేపాటీ సుస్మిత, వెలగచర్ల దివ్యశ్రీ,కొనిరెడ్డి హేమసాయిరెడ్డి మరియు గైడ్ టీచర్ జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఎ.శివ నారాయణ గౌడ్ ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.దుర్గరాజు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.దుర్గరాజు మాట్లాడుతూ,రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సైన్స్ సిటీ,రాకెట్రి చాలెంజ్ ను నిర్వహించడం జరిగిందని,పాఠశాల స్థాయిలో విద్యార్థులలో సైన్స్ మరియు అంతరిక్ష రంగంపై చిన్న వయస్సులోనే ఆసక్తిని రేకత్తించడం,ప్రతిభను మరియు శాస్త్రీయ పరిశోధన మరియు ఆవిష్కరణల జాతీయ సంస్కృతిని ప్రోత్సహిస్తుండం తద్వారా ప్రపంచ రంగంలో భారతదేశం యొక్క స్థానాన్ని బలోపేతం చేయడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. గైడ్ టీచర్ మరియు జీవశాస్త్ర ఉపాధ్యాయులు శివ నారాయణ గౌడ్ మాట్లాడుతూ,దక్షిణ భారతదేశ రాకెట్రీ చాలెంజ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు ఈనెల 22వ.తేదీన గుంటూరు జిల్లాలోని విజ్ఞాన్ యూనివర్సిటీ,వడ్లమూడి నందు తమ యొక్క ప్రాజెక్టును ప్రదర్శించవలసి ఉంటుంది. దక్షిణ భారతదేశ రాకెట్రీ చాలెంజ్ కు ఎంపికైన విద్యార్థులను విద్యార్థులను మరియు గైడ్ టీచర్ ను ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులైన భాస్కర్ రెడ్డి ,సోఫియా, కళావతి సుహాసిని,సునీత కుమారి మొదలగు ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించండి

## - ఆర్థిక సంఘం నిధులను అభివృద్ధికి వినియోగించాలి
## - పంచాయతీ కార్యదర్శులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా దిశానిర్దేశం




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు.మంగళవారం నియోజకవర్గంలోని రామసముద్రం,నిమ్మనపల్లి,మదనపల్లి రూరల్ మండలాలకు సంబంధించిన ఎంపీడీవోలు,పంచాయతీ కార్యదర్శులు,పంచాయతీరాజ్ ఇంజనీర్లు మరియు గ్రామీణ త్రాగునీటి సరఫరా ఇంజనీర్లతో మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామపంచాయతీలకు 2024 నుండి విడుదలైన నిధులు అనగా గ్రామ పంచాయతీ సాధారణ నిధులు మరియు 15వ ఆర్థిక నిధులతో గ్రామాలలో చేపట్టిన పనుల గురించి ఎమ్మెల్యే ఆరా తీశారు.గ్రామాలలో పరిశుద్ధమైన త్రాగునీరు ప్రజలకు అందించాలని ఎప్పటికప్పుడు ట్యాంకులు శు భ్రపరచాలని గ్రీన్ అంబాసిడర్ల ద్వారా ఎక్కడా చెత్తకుప్పలు లేకుండా చూడాలని ఆదేశించారు.ప్రభుత్వం నుండి విడుదలైన ప్రతి పైసాను బాధ్యతగా ప్రజలకు ఉపయోగపడే పనులను గ్రామపంచాయతీ ద్వారా తీర్మానం చేసి త్వరితగతిన పనులను పూర్తిచేసి ప్రతి రూపాయి ఖర్చు చేయాలని పంచాయతీ కార్యదర్శులు మరియు ఎంపీడీవోలు మరియు ఇంజనీర్లు పనిచేయాలని సూచించారు.ప్రతి పంచాయతీలో విధిగా గ్రీన్ అంబాసిడర్లకు జీతాలు అందించాలని అతి తక్కువ జీతానికి వారు మనకు సేవ చేస్తున్నారని తెలిపారు. గ్రామాలకు అవసరమైన సిమెంట్ రోడ్ల డ్రైనేజ్ కాలువల నిర్మాణాలు అంచనా వేసి అందజేయాలని వాటిని వెంటనే మంజూరుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంజనీర్లకు తెలియజేశారు.అన్ని గ్రామాలలో వీధిదీపాలపై శ్రద్ధ పెట్టి ఎక్కడైనా వీధి దీపాలు అవసరమైతే తనదృష్టికి తీసుకురావాలని కోరారు.

## ఫలితాధారిత విధానంతో విద్యా ప్రమాణాల మెరుగుదల



వేంపల్లె మేజర్ న్యూస్: ఫలితాధారిత విద్యా(ఓట్ కమ్ బేసేడ్ ఎడ్యూకేషన్-ఓబీఇ) విధానం అమలు ద్వారా విద్యా ప్రమాణాలు మెరుగుదల సాధించవచ్చని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. మంగళవారం అంతర్గత నాణ్యత హామీ సెల్ ఆధ్వర్యంలో ఓబిఇ పై ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు. ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ వెంకటశివ రిసోర్స్ పర్సన్ గా హాజరై తదితర అంశాలపై స్పష్టమైన దిశానిర్దేశాలు చేశారు. అలాగే ఈ వర్క్ షాప్ విజయవంతంపై డైరెక్టర్ తో పాటు ఏఓ డా.రవికుమార్ లు హర్షం వ్యక్తం చేశారు. ఐక్యూఏసి డీన్ డా.కోటేశ్వరి మార్గదర్శకత్వంలో కోఆర్డినేటర్ నాగరాజు సమన్వయంతో నిర్వహించారు. అలాగే అసోసియేట్ కోఆర్డినేటర్లు దుర్గకిశోర్, జ్ఞాన వెంకట్, సత్యానంద్, కళ్యాణ్ చక్రవర్తి, శివకృష్ణ కీలకపాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట తప్పని ఎమ్మెల్యే శంకుస్థాపన చేసిన చోటనే స్మశాన వాటిక

### ఏపీ గ్రంథాలయం శాఖ డైరెక్టర్, టిడిపి మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి



ఖాజీపేట మేజర్ న్యూస్ : భారతదేశానికి స్వతంత్రం వచ్చి సుమారు 75 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ అంతిమ సంస్కారం నిర్వహించుకోవడానికి స్మశానం లేక ఇబ్బంది పడుతున్న మైదుకూరు నియోజకవర్గ ప్రజలకు మైదుకూరు శాసనసభ సభ్యుడు పుట్టా సుధాకర్ యాదవ్ ఎన్నికలలో ఇచ్చిన హామీలకు ప్రతి గ్రామానికి స్మశానం ఉండాలనే సంకల్పంతో ఖాజీపేటలో సుమారు 7 ఎకరాల 15 సెంట్లు పైగా బీసీల కు స్మశానం ఏర్పాటు చేస్తూ ఉంటే దీనిపైన సాక్షి పత్రిక విషం చిమ్మడం శోచనీయమని రాష్ట్ర గ్రంథాలయ శాఖ డైరెక్టర్ తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి అన్నారు. సుధాకర్ యాదవ్ ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చడానికి ఎన్ని ఆటంకాలు ఎదురైన ఎన్ని అవరోధాలు ఎదురైనా తప్పకుండా నెరవేరుస్తారు కానీ కొంతమంది ప్రభుత్వ భూములను వంక పరంబోకు స్థలాలను ఆక్రమించుకున్న మాట వాస్తవం అయితే దానిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. దానికి కొలతలు కొలసిన అధికారులు ఖాజీపేటలోని బీసీలకు 7 ఎకరాల 15 సెంట్లు స్థలాన్ని స్మశానానికి సిద్ధం చేశారు. ఇది మీకల్లకు కనిపించడం లేదా వందల సంవత్సరాలుగా స్మశానానికి నోచుకుని ప్రజలకు స్మశానం ఏర్పాటు చేస్తున్న సుధాకర్ యాదవ్‌ను మెచ్చుకోవాల్సింది పోయి ఆయన పైన తిరిగి బురద చల్లుతారా స్మశానం భూమి తెలుగుదేశం పార్టీలో ఉన్న వ్యక్తులు ఆక్రమించుకున్నారని తప్పుడు రాతలు రాశారు. అసలు అక్కడ స్మశానం ఏర్పాటు చేయకుండా మరొకచోట ఏర్పాటు చేస్తున్నారని దుర్మార్గపురాతలు రాయడం అన్యాయం ప్రభుత్వ స్థలాలు స్మశానాలు కాలువలు చెరువులు వీరికి సంబంధించిన భూములు కేవలం ఒక తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మాత్రమే కాదు అన్ని పార్టీలకు సంబంధించిన వారు ఆక్రమించుకున్నారు దీని దృష్టిలో పెట్టుకోవడానికి కానీ ఆక్రమణకు గురైన భూమిని ఏ ప్రభుత్వం ఇంతవరకు తిరిగి తీసుకుని ప్రజలకు అప్పచెప్పడం లే కానీ ఇప్పుడు పుట్టా సుధాకర్ యాదవ్ నాయకత్వం మైదుకూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి స్మశానం ఏర్పాటు చేయడం కోసం స్థలాన్ని సేకరిస్తున్నాం. ఈ క్రమంలో ఎవరైనా ప్రభుత్వ స్థలాలను స్మశానాలను ఆక్రమించుకుంటే ఏమాత్రం ఉపేక్షించకుండా వారిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రజలకు స్మశానానికి అప్పగిస్తున్నాను ఇటువంటి రాతలు ఇవి రాయడానికి బుద్ధి పుట్టలేదా ఇక్కడ అసలు సత్యాన్ని ప్రజలకు చెప్పకుండా పత్రిక దాచింది ఖాజీపేటలో వక్కిలేరు పక్కన బీసీలకు ఏర్పాటు చేస్తున్న స్మశానానికి దారి లేదు వర్షం వస్తే స్మశానానికి వెళ్లడానికి సాధ్యం కాదు అందువల్ల కోటి రూపాయలు పైగా ఖర్చుతో వక్కి లేరు పైన బ్రిడ్జిని కేవలం స్మశానానికి మాత్రమే ఏర్పాటు చేస్తున్నాం అందువల్ల పనిలో కొంత ఆలస్యం జరుగుతుంది తప్ప ఆక్రమణ దారులు ఎవరైనా ఉపేక్షించేది లేదు దీన్ని పత్రికా ఎక్కడైనా ప్రస్తావించిందా చేసే మంచి పనిని చెప్పాల్సింది బాధ్యత పత్రికలకు లేదా తప్పు చేస్తే విమర్శించే పత్రికలు మంచి చేస్తే ఎందుకు చెప్పడం లేదు మంచి చేసిన దాన్ని కప్పిపుచ్చి తప్పుడు సమాచారాన్ని ప్రజలకు అందించడం ఎంత దుర్మార్గపు చర్యనో ఒకసారి ఆలోచించాలనీ లక్ష్మి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ రెడ్డం రవీంద్రారెడ్డి, గంగిరెడ్డి రాజేష్ కుమార్ రెడ్డి (చిన్నా), మంచాల రాజశేఖర్ రెడ్డి, చాట్ల పుల్లయ్య పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం..!

### నవగంగా జలాలతో అమ్మవారికి ప్రత్యేక ంగా అభిషేకం - భక్తిశ్రద్ధలతో చండీ హోమం..



బద్వేల్ మేజర్ న్యూస్ : బద్వేల్ పట్టణంలో వెలసియున్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థాన ము నందు వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ సందర్భంగా గత మూడు రోజులుగా ప్రత్యేకంగా ఆర్యవైశ్యవస్థకు సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చివరి రోజు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేకంగా తెప్పించిన నవ నదుల పవిత్ర గంగాజలాలతో పన్నీరు గంధము పసుపు పలు పండ్లరకాల రసాలతో అమ్మవారికి వేద పండితులు అభిషేక కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాశ్వత ఉభయదారులను ప్రవేశ వర్ధక సంఘం కమిటీ సభ్యులుఆహ్వానం పలికారు అనంతరం ఒబేదాసుల ఉభయ దాతల దంపతులచే వారి స్వహస్తములతో అమ్మవారికి వెండి చెంబులో పాలను పురహితుల ద్వారా అమ్మవారికి అభిషేక కార్యక్రమంలో నిర్వహించారు. వర్తక సంఘం కమిటీ వారు ఆలయ ప్రాంగణంలో పెద్ద శెట్టి దంపతులచే చండీ హోమం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి అభిషేక కార్యక్రమం అనంతరం పురోహితులు అమ్మవారి ని బంగారు ఆభరణములతో ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. అలంకారము అనంతరం అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. అనంతరం శాశ్వత ఉబయదాసులకు వేద పండితులు మంత్రోచ్చారణ నడుమ అమ్మవారికి పూజా కార్యక్రమం నిర్వహించి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్యులందరికి భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు 60 సంవత్సరాలు పైబడిన వారికి ప్రత్యేకంగా చాటల వాయనం ఇచ్చి వారి వద్ద నుంచి ఆశీర్వాదం తీసుకున్నారు. వర్తక సంఘం కమిటీ వారు ప్రత్యేకంగా హోమ గుండాన్నిఏర్పాటు చేశారు. హోమ గుండాన్ని వేద పండితులు పూజా కార్యక్రమాలు నిర్వహించిన నెంబరు దంపతులు పురుషులు మహిళలు పెళ్లికాని కన్యలు హోమగుండంలో ప్రవేశించే ముందు తడి బట్టలతో గుండ ప్రవేశం చుట్టూ తిరిగి అనంతరం యువతీ యువకులు అధిక సంఖ్యలో గుండ ప్రవేశం చేశారు. మేము కోరుకున్న కోరికలు నెరవేరేలా చేయాలంటూ జై వాసవి జై వాసవి అండు అమ్మవారి నామస్మరణతో గుండ ప్రవేశ కార్యక్రమంలో మారుమోగాయి కార్యక్రమం అనంతరం ఉత్సవ విగ్రహానికి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నిజరూప అలంకారం చేసి భక్తులకు దర్శనమిచ్చే విధంగా కమిటీ వారు ఏర్పాటు చేశారు. అమ్మవారిని దర్శించుకుని అనంతరం భక్తులకు అల్పాహార విందు ను ఆర్యవైశ్య వర్ధక సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్ధక సంఘం అధ్యక్షులు కొండపల్లి జిల్లా సుబ్బారావు కార్యదర్శి ఉరిమి శ్రీనివాసులు ఉపాధ్యక్షులు చలపాటి రవికుమార్ దర్శి సుబ్బరాజా యాద్దాల్ల కృష్ణమూర్తి మాలపాటి వెంకటేశ్వరరావు , దిండికుర్తి సుబ్బారాయుడు చిన్ని నరసింహ,చాటకొండు ప్రసాద్ వర్తక సంఘం వందవాసి రమణ కండక్టర్ వెంకటరమణ బచ్చు సుధాకర్ తదితర కమిటీ సభ్యులు మహిళా మండలి సభ్యులు అధిక సంఖ్యలో భక్తులుపాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు కమిటీ వారు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## భక్తి శ్రద్ధలతో వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవం

### - ఆర్యవైశ్య అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్





వేంపల్లె మేజర్ న్యూస్: భక్తీ శ్రద్ధలతో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవాన్ని నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ వెల్లడించారు. మంగళవారం శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అర్చకుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో పంచామృతాభిషేకం, కుంకుమార్చన తదితర విశేష పూజలు నిర్వహించారు. అలాగే వేద మంత్రోచ్చరణతో చండీహోమం నిర్వహించి, ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో కన్యకలకు మంగళ స్నానాలు చేయించారు. అనంతరం తాంబూలం అందజేశారు. అంతేకాకుండా అమ్మవారికీ ఒడిబియ్యం పెట్టారు. అగ్ని గుండంలో నడిచి తమ భక్తీని చాటుకున్నారు. వాసవిమాత అహింసను పాటిస్తూ తన గౌరవాన్ని కాపాడుకోవడానికి 102 గోత్రాలకు చెందిన వారితో కలిసి అగ్నిలో ప్రవేశించారని, తన భౌతిక దేహాన్ని విడిచి పెట్టినట్లు వివరించారు. భక్తులకు అన్నదానంతో పాటు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక తహసీల్దార్ వై.హరినాథ్ రెడ్డి, పంచాయతీ ఇఓ నాగభూషణం రెడ్డి లు వాసవి మాతను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ, ఆలయ నిర్వాహకుడు మిట్టామోహన్, అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్, ఆర్యవైశ్య యువజన సంఘం తదితర కార్యవర్గాల సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం- సీఐ విశ్వనాథరెడ్డి





ఎర్రగుంట్ల-మేజర్ న్యూస్ : రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని సీఐ విశ్వనాథరెడ్డి అన్నా రు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఐసిఎల్ సిమెంట్ పరిశ్రమ వారి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించారు. ఐసిఎల్ సిమెంట్ పరిశ్రమ వద్ద నుంచి నాలుగు రోడ్ల కోడలి వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు భద్రతా వారో త్సవాలను నిర్వహించి రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పి స్తున్నామన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్?, డ్రైవింగ్, లైసెన్స్, పత్రాలను తీసుకె ళ్లాలని చెప్పారు. కండీషన్?లో ఉన్న వాహనాలనే డ్రైవింగ్? చేయాలన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు మద్యం సేవించడం, సెల్?ఫోన్? చూడడం, నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్? చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, ట్రాఫిక్? నిబంధనలను ఉల్లంఘించకూ డదని చెప్పారు. అనంతరం నిబంధనలు పాటి స్తూ వాహనాలు నడుపుతామని వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎసచవతీతీచ నాగ మురళి, సిమెంట్ పరిశ్రమ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## బిట్స్ కళాశాలలో సూర్య క్యాలెండరు ఆవిష్కరణ



రామాపురం మేజర్ న్యూస్ మండలం లోని భాస్కర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం కాలేజీ కరస్పాండెంట్ మన్సూరు భాస్కర్ ఆధ్వర్యంలో నేటి దినపత్రిక సూర్య 2026క్యాలెండరు ను ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సూర్య దినపత్రిక దినదినాభివృద్ధి చెందుతూ పాట కుల ఆధరాభిమానం పొందుతుందన్నారు. అలాగే తమ కళాశాల లో వివిధ కోర్సులలో చదువుతున్న విద్యార్థులు విద్య లో ముందడుగు లో ఉన్నారన్నారు. కార్యక్రమం లో ప్రిన్సిపాల్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వారాంతపు సంతను ప్రారంభించిన ఈవోపీఆర్డి. చలపతి. కార్యదర్శి పరిమళ

### ముఖ్యఅతిథిగా హాజరైన టిడిపి సీనియర్ నాయకుడు మాజీ మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు



ఒంటిమిట్ట,మేజర్ న్యూస్ : ఒంటిమిట్టలోని శ్రీ కోదండ రామాలయం వెనుక వైపు ఉన్న పంచాయతీ కాళీ జాగాలో నిత్యావసర, కూరగాయలు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసిన వారాంతపు సంతను ఈవోపీఆర్డి చలపతి, ఇన్?ఛార్జ్ కార్యదర్శి పరిమళ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డి చలపతి మాట్లాడుతూ.. ఈ సంత నిర్వహించడం సంతోషకరమని, మండలంలో దాదాపు అన్ని గ్రామాల్లో సంతలు ఏర్పాటు చేసుకొని కావాల్సిన సరుకులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

## విజయ శేఖర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కూటమి నేతలు

### ఒంటిమిట్ట జనసేన సీనియర్ నాయకుడు వై. కిరణ్ స్వామి



ఒంటిమిట్ట,మేజర్ న్యూస్ : మంగళవారం నాడు నందలూరు మండలం చెన్నయ్య గారి పల్లి గ్రామం నందు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడా విజయ శేఖర్ రెడ్డి పెదబాబు జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఒంటిమిట్ట సిద్దోటం మండల నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు. ఆయన సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం కూటమి ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు ఎంతో నమ్మకంతో ఉన్నారని రాబోయే రోజులలో ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక విధి విధానాలను పాటిస్తూ అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీ అధినేత మన ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడుకి దక్కిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి ( పెదబాబు) ఈ సందర్భంగా తెలియజేశారు ప్రతి కార్యకర్తకు నా అభిమానులకు ప్రజలకు తాను ఉంటానని జన్మదిన వేడుకల్లో భాగంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట జనసేన సీనియర్ నాయకుడు యనమదాల కిరణ్ స్వామి. టిడిపి సీనియర్ నేత బాలినేని సుబ్బరాయుడు. టిడిపి సీనియర్ నాయకుడు మెటికల చెనరాయుడు. మరియు భారీ ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.

## మిట్స్ యూనివర్శిటీలో జనరేటివ్ ఏఐ లీడర్‌షిప్ ఫౌండేషన్ ప్రోగ్రాం



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగం వారు మిట్స్ ఐ.ఎస్.టి.ఈ స్టూడెంట్స్ చాప్టర్ మరియు గూగుల్ క్లౌడ్ వారి సహకారంతో మంగళవారం జనరేటివ్ ఏఐ లీడర్?షిప్ ఫౌండేషన్ ప్రోగ్రామ్? – 2026 కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాదుకు చెందిన ఎల్4జి (ఎల్4జి) కంపెనీ ట్రైనర్లు ఎల్.వెంకటేష్ మరియు ఏ.గోపీనాథ్ పాల్గొని విద్యార్థులకు జెనరేటివ్ ఏఐపై శిక్షణా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా విభాగాధిపతి డాక్టర్ ఎస్.కుసుమ మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో జెనరేటివ్ ఏఐ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.కృత్రిమ మేధస్సు (ఏఐ) సమాచారం మాత్రమే విశ్లేషిస్తే,జెనరేటివ్ ఏఐ మాత్రం కొత్త ఆలోచనలు మరియు కొత్త సమాచారాన్ని తయారు చేస్తుందన్నారు.అందువల్ల విద్య,పరిశ్రమలు,వ్యాపారం మరియు సృజనాత్మక రంగాల్లో జెనరేటివ్ ఏఐ ఒక కీలక సాంకేతిక పరిజ్ఞానంగా ఉపయోగపడుతోందన్నారు.ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో జెనరేటివ్ ఏఐను ఉపయోగించి పరిశ్రమలు మరియు వ్యాపార రంగాల్లో నివేదికలు తయారు చేయడం,డేటాను విశ్లేషించడం,కొత్త ఉత్పత్తుల ఆలోచనలు రూపొందించడం వంటి పనులను తక్కువ సమయంలో పూర్తి చేయడంలోను మరియు సాఫ్ట్?వేర్ రంగంలో కోడింగ్,సమస్యలను గుర్తించడం,కొత్త అప్లికేషన్ల అభివృద్ధి చేయడంలో జెనరేటివ్ ఏఐ ముఖ్యమైన పాత్ర పోషిస్తోందని తెలిపారు.నూతన టెక్నాలజీలకు ఇన్ పుట్ సాధనాలను ఎలా ఇవ్వాలి, ఏఐ పరికరాలను ఎలా ఉపయోగించాలనే అంశాలపై విద్యార్థులను 8 బ్యాచ్?లుగా నిర్వహించి,దాదాపు 500 మందికిపైగా విద్యార్థులకు శిక్షణను అందించారు.జెనరేటివ్ ఏఐ మానవ సామర్థ్యాలను పెంచి,ఉత్పాదకతను మెరుగుపరుస్తూ,భవిష్యత్తు ఉద్యోగాలు మరియు సాంకేతిక అభివృద్ధికి ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కో – ఆర్డినేటర్లు డాక్టర్ ఎం.కిరణ్ కుమార్,ఆర్.రూప,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓపెన్ టూ అల్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు




నందలూరు మేజర్ న్యూస్: నందలూరు మండలంలోని అరవపల్లి నందు రైల్వే ఎంప్లాయ్ సంఘ్ కార్యాలయం లో స్మాషర్ షటిల్ గ్రూప్ అధ్వర్యంలో ఓపెన్ టూ అల్ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఈ నెల 24, 25, 26 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ టోర్నమెంట్ నాన్ మెడలిస్ట్ విభాగం ద్వారా ఉంటుందని మరియు ఔట్ డోర్ మైదానం లో ఉంటుంది అని అన్నారు, పాల్గొన దలచిన క్రీడాకారులు ఈ నెల 23 వతేది సాయంకాలం లోపల తమ పేర్లను నమోదు చేసుకోగలరు అని అన్నారు. పూర్తి వివరాలకు క్రింది నంబర్ 8309157237, 9533440567, 8500227890, 9640079394, 9666747434 లను శ్రీసంప్రదించగలరు అని కోరారు.

## ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలు



దువ్వూరు, మేజర్ న్యూస్ : దువ్వూరు మండలంలోని గుడిపాడు,మదిరేపల్లె గ్రామపంచాయతీలలో పశు ఆరోగ్య శిబిరాలలు నిర్వహించిన గ్రూప్ మండల ప్రభుత్వ పశు వైద్య అధికారులు డాక్టర్ ఫణీంద్ర రెడ్డి, డాక్టర్ రవీంద్రారెడ్డి లు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని గుడిపాడు మదిరేపల్లె గ్రామాలలో నిర్వహించిన పశు వైద్య శిబిరాలలో ముదినేపల్లి గ్రామంలో మైదుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ భాగం అధ్యక్షులు కారపు రెడ్డి సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ శిబిరం లో కానగూడూరు పశు వైద్యాధికారి డాక్టర్ రవీంద్ర రెడ్డి, దువ్వూరు వైద్యాధికారి ఫణీంద్ర రెడ్డి అధ్వర్యంలో 15పశువులకు గర్భకోశవ్యాధులకు చికిత్స, 121దూడలకు న ట్టల నివారణమందులు, 87సాధారణ చికిత్స,2486 గొర్రెలుదమేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు.అలాగే పశు భీమా, లింగ నిర్ధారణ వీర్యం గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో వి యల్ ఓ లు భగీరధి ,సుబ్బారెడ్డి, వి ఏ లక్ష్మి కాంత్ , యల్ ఎస్ ఏ అశోక్, ఏ హెచ్ లు ఆరిఫ్, సుప్రజ, మహిత,హరి,బాలచంద్ర, రామ చంద్ర, రిజ్వాన్,జీవ మిత్ర,పాడి రైతులు, జీవాల సంరక్షకులు పాల్గొన్నారు.

## రూ. 7.10 లక్షలు పలికిన నిత్యపూజ స్వామి తలనీలాల వేలం పాట



సిద్దవటం మేజర్ న్యూస్ : నిత్యపూజ స్వామి తలనీలాల వేలం పాట రూ. 7.10 లక్షలు పలికిందని ఆలయం ఈఓ శ్రీధర్ తెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటం రంగనాథ స్వామి ఆలయంలో మంగళవారం మహాశివరాత్రి ఉత్సవాలకు సంబంధించి భక్తుల తలనీలాల పోగు హక్కు కోసం బహిరంగ వేలం పాటను నిర్వహించారు. ఈ పాటలో గుంటూరు, ప్రకాశం, అద్దంకి, విజయవాడ, గుంతకల్, నరసరావుపేట, కానగూడూరు, ఉరవకొండ, ప్రొద్దటూరు, అట్లూరు, సిద్దవటం, వంతాటిపల్లి, పి. కొత్తపల్లి, ప్రాంతాలకు చెందిన 17 మంది పాటదారులు ఒక్కొక్కరు లక్ష రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ పాటను రూ. 5 లక్షలతో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ జనార్దన్, ఆలయ చైర్మన్ రాజేంద్ర ప్రసాద్, ఆలయ ఈఓ శ్రీధర్ లు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లా గుంతకల్ కు చెందిన తెల్లమేకల చక్రధర్, వైయస్సార్ కడప జిల్లా అట్లూరుకు చెందిన రెడ్డి గారి దినేష్ కుమార్ ల మధ్య వేలంపాట పోటాపోటీగా జరిగింది. చివరకు గుంతకల్ కు చెందిన తెల్ల మేకల చక్రధర్ రూ. 7.10 లక్షలకు పాటను దక్కించుకున్నారు. గత ఏడాది మహాశివరాత్రి పార్వదినాల్లో తలనీలాలు రూ. 5.51 లక్షలు పలికగా గత ఏడాది కంటే ఈ ఏడాది అదనంగా రూ.1.59 లక్షలు స్వామి వారికి ఆదాయం వచ్చిందన్నారు. పాట ముగిసిన తర్వాత హెచ్చుపాట దారిని డిపాజిట్ తప్ప మిగిలిన పాటదారుల డిపాజిట్ ను వెనక్కి ఇచ్చేశామన్నారు. హెచ్చుపటాదారుడు మిగిలిన డబ్బులు చెల్లించడంతో ఆయనకు రసీదును అందజేశామని ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్, కమిటీ సభ్యులు శివారెడ్డి, దేవాదాయశాఖ సిబ్బంది చంద్ర, పాటదారులు, సుబ్బరామచంద్ర, ప్రజలు, పాల్గొన్నారు.



## స్కానింగ్ కేంద్రాల ఆకస్మిక తనిఖీ



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు పట్టణంలోని ప్రైవేటు స్కానింగ్ కేంద్రాలపై వైద్యశాఖ అధికారులు మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ వి. మల్లేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు జరిగాయి. స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనల అనుసరించి వ్యవహరించాలన్నారు. సెంటర్లలోని రికార్డులను, నిబంధనల అమలును క్షుణ్ణంగా పరిశీలించారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చర్యలు తప్పవని, అటువంటి వారిని ఉపేక్షించేది లేదన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో హెల్త్ సూపర్?వైజర్లు కె. వీరాంజనేయులు, డి. వెంకటేశ్వర్లు మరియు ప్రైవేట్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రికార్డు స్థాయిలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

### బాధితులకు అండగా ఎమ్మెల్యే మాధవి రెడ్డి



కడప రూరల్ మేజర్‌న్యూస్ : కడప అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని నిరుపేదలకు అండగా నిలుస్తూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రికార్డు స్థాయిలో ఆర్థిక సాయం అందించడం జరిగిందని కడప ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, రెడ్డెప్పగారి మాధవి తెలిపారు. ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని, మొత్తం 105 మంది లబ్ధిదారులకు రూ. 1,13,25,823/- (కోటి పదమూడు లక్షల ఇరవై ఐదు వేల ఎనిమిది వందల ఇరవై మూడు రూపాయలు) విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ అనారోగ్యం, ఇతర ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన నిరుపేదలను ఆదుకోవడమే లక్ష్యంగా ఈ పంపిణీ చేపట్టినట్లు వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా పనిచేస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సాయం అందేలా చూస్తామని ఆమె హామీ ఇచ్చారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ఒకేసారి ఇంత భారీ మొత్తంలో నిధులు విడుదల చేయడం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మవారి శాలలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** నగర పరిధిలోని ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం వాసవీ కన్యకపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా కమలాపురంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసరు అంతకుముందు ఎమ్మెల్యే ని ఆలయ చైర్మన్ కామిశెట్టి వెంకటరమణయ్య మరియు వాసవి కమిటీ సభ్యులు నాయకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో మండల నాయకులు, యువకులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మసీదు రూముల అవకతవకలపై విచారణ చేపట్టాలి

### మైనార్టీ రైట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు దస్తగిరి



కడప, మేజర్‌న్యూస్ : మసీదు రూముల అవకతవకలపై విచారణ కొరకు కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ లో సోమవారం కలెక్టర్కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది, అనంతరం కడప నగరంతనకార్యాలయంలో మైనార్టీ రైట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు దస్తగిరిని కలిసి తమ సమస్యల న్యాయం చేసి అధికారుల దృష్టికి తీసుకెళ్లి బద్వేలు ముస్లిం ప్రజలకు న్యాయం చేయగలరని డి జమాల్, మహమ్మద్ అలీ, సాదిక్ లు ఆయనను కోరారు, ఈ సందర్భంగా మైనార్టీ రైట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు షేక్ దస్తగిరి మీడియాతో మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలోని జమాయతే- ఎ - ఇస్లామ్ మాస్క్ అసోసియేషన్కు సంబంధించి దాదాపు 200 రూములకు సంబంధించిన అవకతవకలను పరిష్కరించి, నూతన కమిటీ ఏర్పాటు చేసుకోండన్నారు. ఈ అవకతవకలపై పలమాలు కలెక్టర్కు అర్జీలు సమర్పించుకున్న న్యాయం జరగలేదన్నారు. బద్వేలు పట్టణలోని 126/1978 జామాయితే ఇస్లాం మాస్కు అసోసియేషన్ ఆధ్వర్యంలో గల బాడుగ 200 రూములు వున్నవి. నెల నెలా బాడుగ ఒక్కొక్క రూము నుంచి 15వందల రూపాయల నుంచి 5 వేల వరకు తీసుకున్న వ్యక్తి పై అసోషియేషన్ కు ప్రతీ నెల చెల్లిస్తున్నారు, అయితే ఇక్కడ ప్రధాన విషయం కమిటీ అసోసియేషన్ నుంచి రూము తీసుకున్న వ్యక్తి వేరు, ఆ రూము నిర్వహించుకునే వ్యక్త వేరు. అసోసియేషన్ కు 15 వందల నుంచి 5 వేల రూపాయలు రూము తీసుకున్న వ్యక్తి చెల్లిస్తున్నారు. కానీ ఆ రూము వ్యక్తి వేరే వాళ్లకీ ఇచ్చి వారి నుంచి దాదాపుగా 5 వేలు నుంచి 20 వేలు రూమ్ అతను తన సొంత జేబులో ప్రతీ నెల వేసుకుంటున్నార న్నారు. ఈ జమాయతే - ఎ- ఇస్లామ్ మాస్కే అసోసియేషన్ కు ఈ రూములకు సంబంధించిన వ్యక్తుల నుంచి వచ్చే బాడుగ మొత్తం 2.50 లక్షలరూపాయలు వసూలు చేస్తున్నారు. వచ్చే ఈ చిన్నపాటి మొత్తాన్ని కూడా కమిటీవారు చూపించడం లేదని వాపోయారు, కావున కడప జిల్లా కలెక్టర్ మా యొక్క మసీదు రూముల సమస్యల అవకతవకలపై బద్వేలు పట్టణంలో జమాతే ఇస్లాం మాస్కె అసోసియేషన్ ఆగడాలనుపరిష్కరించ గలరని రెండు చేతులు జోడించి ప్రాధేయ పడుతున్నామన్నారు.

## అగ్నికి ఆహుతి అయిన అరటి

### సుమారు 30 లక్షలు ఆస్తి నష్టం
### లబోదిబోమంటున్న రైతన్నలు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మండల పరిధిలోని మోట్నూతల పల్లె గ్రామానికి చెందిన తలుపుల రామచంద్రుడు భీముడు నాయక్ లకు చెందిన అరటి తోటలో మంగళవారం అగ్ని ప్రమాదం జరిగింది. దీంతో సుమారు 8000 చెట్లు కాలి బూడిద అయ్యాయని. రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట చేతికి వచ్చే సమయంలో అరటి ధర బాగా ఉన్నప్పుడు పంట ఇలా అగ్నికి ఆహుతి కావడం పట్ల రైతన్నలు లబోదిబోమంటున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు కొండకు నిప్పు పెట్టడంతో నిప్పురవ్వలు పక్కనే ఉన్న తోటలో పడి తోటలోని అరటి చెట్లు అన్ని కాలిపోయినట్లు బాధిత రైతులు తెలిపారు. సుమారు ఎనిమిది వేల చెట్లు అరటి అగ్నికి ఆహుతి అయిన చెట్లు విలువ సుమారు 30 లక్షల రూపాయలు ఉంటుందని రైతులు వాపోతున్నారు. దీంతో స్థానికులు గుర్తించి ఫైర్ ఇంజన్ కు ఫోన్ చేయడంతో ఫైర్ స్టేషన్ అధికారులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు అప్పటికే సుమారు అరటి చెట్లన్నీ కాలిపోయినట్లు వారు తెలిపారు. అగ్నికి ఆహుతి అయిపోయిన అరటి చెట్ల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే వరద సమీక్షా సమావేశం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, మున్సిపల్ అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ తనతో సహా ప్రతి ఒక్క అధికారి ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. జీతాలు తీసుకుని, వెళ్ళిపోతే సరిపోదని, పని చేయాలనుకున్న అధికారులు ఉండాలని, లేనిపక్షంలో వెళ్లిపోవాలని వివరించారు. మున్సిపల్ కమిషనర్ పనితీరు కూడా ఆశించినంతగా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిటైర్డ్ అయిన ఉద్యోగులకు జీతాలు ఇచ్చిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని మున్సిపల్ ఆర్ డి కి ఫోన్ ద్వారా సంప్రదించారు. మున్సిపల్ పెట్రోల్ బంక్‌లో కోటి 23 లక్షల అవినీతి జరిగితే ఎప్పుడు చర్యలు తీసుకుంటారని ప్రశ్నించారు. ఇంత అధ్వాన్నమైన పనితీరు కలిగిన అధికారులను ఎప్పుడూ చూడలేదని కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండ

### ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండ అని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. స్థానిక నెహ్రూ రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం 22వ విడత నియోజవర్గానికి చెందిన 104 మంది లబ్ధిదారులకు 35.72 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, కూటమి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి, వారి ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉండి, వైద్య ఖర్చులు భరించలేని నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక సంజీవనిలా మారుతుందన్నారు. దరఖాస్తు చేసుకున్న వెంటనే స్పందిస్తూ, పూర్తిస్థాయిలో ఆర్థిక సహకారం అందిస్తున్న ముఖ్యమంత్రి నిర్ణయాలు ఎందరో పేదల ప్రాణాలను నిలబెడుతున్నాయని వివరించారు. రాష్ట్రంలో విద్య, వైద్య రంగాల అభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది.ప్రజల ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తూ, ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, మాజీ కౌన్సిలర్ చౌడం వెంకట కొండయ్య, నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయలు



**తొండూరు మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదంలో బోడి వారి పల్లె గ్రామానికి చెందిన లక్ష్మీ చైతన్య మరియు శివ మనోహర్ ఇరువురు ఈరోజు సాయంత్రం 5 గంటల సమయములో పల్సర్ బైక్ పై మల్లెల గ్రామం నుండి బోడువారిపల్లె గ్రామానికి వెళుతున్నామార్గమధ్యలో మల్లెల కొరవానిపల్లె మధ్య జీజదీ వాహనము పొలాల వైపు నుండి రోడ్డుమీదికి రాగా పల్సర్ బైక్ ను జేసీబీ తగలడంతో పల్సర్ బైక్ పై వెళుతున్న లక్ష్మీ చైతన్య కు మోకాలి వద్ద రక్త గాయమైనది, శివ మనోహర్ కు స్వల్ప గాయాలు అవడంతో హుటా హుటిన తొండూరు 108 వాహనము ద్వారా పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగింది. ఎస్.ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శిథిలావస్థకు చేరిన వంతెనలతో పొంచి ఉన్న ముప్పు

**- కొత్త వంతెనలు నిర్మించాలంటూ బివైఎస్ డిమాండ్**
**- ఆర్ అండ్ బి అధికారులకు వినతిపత్రం సమర్పణ**



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రధాన రహదారులపై ఉన్న పలు పాత వంతెనలు శిథిలావస్థకు చేరాయని వీటి వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు పునీత్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మేరకు మంగళవారం ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పునీత్ కుమార్ మాట్లాడుతూ సీటీఎం రోడ్ వంతెన,బెంగళూరు బస్టాండ్ వంతెన,టౌన్ బ్యాంక్ వద్దగల వంతెనలు ప్రస్తుతం అత్యంత ప్రమాదకరంగా మారాయని పేర్కొన్నారు.అలాగే వంతెనలకు ఇరువైపులా రక్షణ గోడలు లేవని,ఇనుపరాడ్లు తుప్పు పట్టి ఊడిపోవడంతో ప్రయాణికులు భయాందోళనల మధ్య రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు.అధికారులు స్పందించే యుద్ధ ప్రాతిపదికన కొత్త వంతెనలు నిర్మించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ప్రజల పక్షాన పెద్దఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బహుజన యువసేన నాయకులు జిలాని,రెడ్డి శేఖర్, శశి కుమార్, ఆది, వినయ్, కరుణాకర్, వెంకటేష్, శివకుమార్, జగదీష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్విరాట్మెంట్ పరీక్షలకు తప్పనిసరిగా హాజరుకావాలి .. ప్రిన్సిపల్ కవిత



ములకలచెరువు, మేజర్ న్యూస్ : ములకలచెరువు మండల కేంద్రంలోని స్థానిక మోడల్ జూనియర్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ విద్యా మండలి నిర్వహించే ఎథిక్స్ 4 ఎన్విరాట్మెంట్ నేడు అనగా 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు జరిగే ఎన్విరాట్మెంట్ పరీక్షలకు విద్యార్థులు తప్పక హాజరుకావాలని అన్నారు.ఈ పరీక్షలలో ఉత్తీర్ణత కాకపోతే ఇంటర్మీడియట్ మార్క్స్ మెమో జారీ చేయబడదు అని ప్రిన్సిపల్ కవిత తెలిపారు.

## ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు



సుండుపల్లె మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని వైశ్య బజార్లో వెలసి ఉన్నకన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవి మాత ఆత్మార్పణ వేడుకలు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు ఆర్యవైశ్యుల కులదేవత వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం ప్రతి ఏడాది జనవరి లో నిర్వహిస్తారని అందులో భాగంగానే మంగళవారం ఉదయం ఆర్యవైశ్యులందరూ కలిసి అమ్మవారిని నగర సంకీర్తన కార్యక్రమంలో భాగంగా అమ్మవారి చిత్రపటంతో కలిసిములు ఏర్పాటు చేసి గ్రామోత్సవం నిర్వహించి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కన్యకా పరమేశ్వరి అమ్మవారికి అభిషేకం లు నిర్వహించారు అనంతరం అమ్మవారిని ప్రత్యేక ఆభరణాలు పూలతో అలంకరించి వేద పండితులు హరికృష్ణ శాస్త్రిచే హోమాలు ఏర్పాటు చేసి ప్రత్యేకహోమ పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు ప్రత్యేక పూజలు అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేసి సాయంత్రం ఉభయము లను యధావిధిగా నిర్వహించారు ఈ సందర్భంగా వైశ్యాబజార్లోని ఆర్యవైశ్యుల తో పాటు మండలంలో ఉన్న ఆర్య వైశ్యులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులందరూ పాల్గొన్నారు

# ఉద్యోగం అంటే లంచం కాదు.. సేవే లక్ష్యం కావాలి!

**-ప్రజల సేవే పరమ ధర్మం.. రాజకీయ నాయకుల తొత్తులుగా మారొద్దు -పార్టీలు వస్తాయి పోతాయి.. కానీ ప్రజల జీవితం శాశ్వతం**

వీరబల్లి మేజర్ న్యూస్: ఆంధ్ర రాష్ట్రంలో ఉద్యోగుల ధోరణులు ప్రజలను తీవ్ర ఆవేదనకు గురిచేస్తున్నాయి చిన్నతనం నుంచి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని, ప్రభు త్వ పథకాల సాయంతో ఉన్నత విద్యను పూర్తిచేసి, ప్రభుత్వ ఉద్యోగాన్ని పొందిన వారు ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యతను పూర్తిగా విస్మరిస్తు న్నారు. ఉద్యోగంలోకి వచ్చిన తరువాత ప్రజల ఆకాంక్షలను, ఆశలను అణచివేస్తూ, కేవలం ధన సంపాదనే లక్ష్యంగా ప్రవర్తి స్తున్నారు. ప్రతి కార్యాలయంలో నూ, ప్రతి శాఖలోనూ ప్రతి స్థాయిలోనూ లంచాల మార్గంలో పయనిస్తూ ప్రజలను దోచుకుంటున్నారు. ప్రజలు తమ కష్టాల నొప్పులను చెప్పుకోవడానికి అధికారుల గదుల చుట్టూ తిరుగుతూ చివరికి లంచాల బారిన పడుతున్నారు. ప్రజల సేవ చేయాల్సిన ఉద్యోగులు, రాజకీయ నాయకుల స్వార్థానికి బానిసలుగా మారి ప్రజలను మోసం చేస్తున్నారు. చిన్న చిన్న పనులకు వేల రూపాయలు, కొన్నిచోట్ల లక్షల రూపాయలు వసూలు చేయడం అనవాయితీగా మారింది. ప్రజలకు అందుబాటులో ఉన్న పథకాలు పేరుతో లంచాలు కుండుపోతున్నాయి. ఏ ప్రభుత్వ పథకాన్ని ఉద్యోగం అంటే లంచం కాదు.. అయినా అమలు చేయించుకోవాలంటే పేదలు దోపిడీకి గురవుతున్నారు. ఉద్యోగులు తమ బాధ్యతను మరచిపోతున్నారు. పార్టీల కోసం కాక ప్రజల కోసం పనిచేయాల్సిన బాధ్యతను విస్మరించడంలో శ్రమిస్తున్నారు. రాజకీయ నాయకులు వస్తారు పోతారు కానీ ప్రజల ఆకలి బాధలు ఎప్పటికీ మారవు. ప్రజల సేవే ప్రభుత్వ ఉద్యోగి నిజమైన లక్ష్యం కావాలి. పేద ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికైనా ఖర్చు పెట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. వృద్ధులు, వికలాంగులు, బడుగు బలహీన వర్గాలవారు కనీస అవసరాల కోసం ఎదురుచూస్తుంటే ప్రభుత్వ ఉద్యోగులు మాత్రం " డబ్బు సంపాదన కోసం దోపిడికి దిగుతున్నారు. ప్రజల జీవితం లో " వెలుగు నింపే ఉద్యోగులే ఇప్పుడు వారి కన్నీళ్లకే కారణంగా మారారు. లంచాలకు బానిసలుగా మారడం ద్వారా వారు తమ జీవితాన్ని పాడు చేసుకుంటున్నారు. ఈ ధోరణి మారాలి. ప్రతి ఉద్యోగి తన బాధ్యతను గుర్తించాలి. తాను చదివిన ప్రతి అక్షరం పేద ప్రజల శ్రమ వల్లే సాధ్యమైందని తెలుసుకోవాలి, తన ఉద్యోగం వెనుక వేలాది మంది పేదల ఆకాంక్షలు ఉన్నాయని గుర్తించాలి. ప్రజల సేవే పరమ ధర్మంగా భావించి నిజాయితీగా పనిచేయాలి.. లంచాల బాటను విడిచి, స్వార్థాన్ని వదిలి, ప్రజల పక్షాన నిలబడాలి. ఇది తమ వ్యక్తిగత మార్గదర్శకంగా కాకుండా సమాజాన్ని మార్చే శక్తిగా ఉండాలి. ప్రజల అశలు చీల్చే ఉద్యోగులుగా కాకుండా, ప్రజల జీవితాల్లో వెలుగు నింపే ఉద్యోగులుగా మారాలి. ప్రతి పనిని వృత్తి నైపుణ్యంతో, నిజాయితీతో, నిస్వార్థంతో చేయాలి. ప్రజల బాధలు చూసి కనీసం మానవతా విలువలు చాటుకోవాలి. పేదల కన్నీళ్లకు తోడుగా నిలబడే హృదయం పెంపొందించుకోవాలి. ప్రజల కోసం పని చేయడం ద్వారానే ప్రభుత్వ ఉద్యోగి జీవితానికి నిజమైన గౌరవం, పరిపూర్ణత లభిస్తుంది. రాజకీయ నాయకుల స్వార్థం కోసం ప్రజలను బలి చేయకూడదు. ప్రజలే రాజులు, ప్రజలే దేవుళ్ళు అనే భావజాలంతో ప్రజల పక్షాన నిలవాలి. ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా, పారదర్శకంగా అమలు చేసి పేద ప్రజలకు నిజమైన న్యాయం చేయాలి. లంచాలు వదిలి సేవా మార్గాన్ని ఎంచుకుంటేనే సమాజం మారుతుంది. ప్రతి ఉద్యోగి మారితేనే వ్యవస్థ మారుతుంది. పేదల ఆశలు చిగురించేందుకు ఇదే మార్గం. ప్రజల ఆశలను నిలబెట్టే బాధ్యత ఉద్యోగులదే. ఈ మార్పు కోసం ప్రతీ హృదయం స్పందించాలి..





# గొప్ప మనసు చాటుకున్న పెయింటర్ ఎస్.యూనుస్

**- ప్రభుత్వ పాఠశాలకి సొంత నిధులతో పెయింటింగ్**

బి.కొత్తకోట,మేజర్ న్యూస్: పట్టణంలో నివాసముండే ఎస్.యూనుస్ పెయింటరుగా జీవనం సాగిస్తున్నాడు.డోర్లు,కిటికీలకు పాలిష్ వేయడం ఈయన వృత్తి.తన కుమారుడు యస్.అనాస్,కుమార్తె యస్.రూబియా ఇద్దరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఉర్దూ),బి.కొత్తకోటలో చదువుతున్నారు.పాఠశాల మండల విద్యాశాఖ అధికారి,ప్రధానోపాధ్యాయిని మరియు ఉపాధ్యాయుల అనుమతితో పాఠశాల ప్రహరీ గోడ,వంటగది,మరుగుదొడ్లు,మూత్రశాలలకు మొత్తం పెయింటింగ్ వేస్తున్నాడు.ఓ ఇంటి నిర్మాణానికి పెయింటింగ్ వేస్తున్నట్లు వేస్తూ అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తున్నాడు.ఇలాంటి విద్యార్థుల తల్లిదండ్రులు ఉంటే ప్రభుత్వ పాఠశాలలో మరింత అద్భుతంగా తయారవుతాయని మండల విద్యాశాఖ అధికారి రెడ్డి శేఖర్ మరియు ఉపాధ్యాయులు ఆయన సేవలను ప్రశంసించారు.



## సిసి రోడ్డులు పరిశీలించిన డిఈ విజయ్ మోహన్...



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండలం పరసతోపు పంచాయతీ కురువపల్లెలో నిర్మించిన సిసి రోడ్డు ఆదర్శవంతంగా ఉందని పంచాయతీరాజ్ డిఇ విజయ్ మోహన్ కొనియాడారు. మంగళవారం ఆయన సిసి రోడ్డు నిర్మాణాలు పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలో జరిగే సిసి రోడ్ల నిర్మాణ పనులు ఇదే స్ఫూర్తితో నాణ్యత లోపం లేకుండా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఏ ఈ రమణ, టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కాలా నారాయణ, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అతికారి వెంకటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



సిద్దవటం మేజర్ న్యూస్ : అతికారి వెంకటయ్య కుటుంబ సభ్యులను మంగళవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, పరామర్శించారు మండల కేంద్రమైన సిద్దవటం ఆకులవీధిలో ఉండే జనసేన సీనియర్ నాయకులు అతికారి వెంకటయ్య మరణించిన విషయం తెలుసుకొని ఇంటి దగ్గరికి వెళ్లి వారి కుటుంబ సభ్యులు కుమారుడు దినేష్, సోదరుడు కృష్ణ లను పరామర్శించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధీ పథకం నే అమలు చేయాలి- విబి జి రామ్ జీ చట్టం వద్దు



**పులివెందుల మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జ్ ములంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి మంగళవరం పులివెందుల నియోజకవర్గం వేముల మండలం వేముల లలో మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి మాబు,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి సాయి కుమార్ రెడ్డి, పులివెందుల పట్టణ అద్యక్షులు భోనాల ఖాదర్ వల్లి,మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయపాటి రాజా,కిస్సాన్ సెల్ పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ అద్యక్షులు బద్రీనాథ్, పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ మహిళా అద్యక్షులు విజయ, ఉపాద్యక్షులు చంద్రబాబు లతోకలిసి విబి జీ రామ్ జి చట్టం వద్దు మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం అమలు పరచాలని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్?ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఉంటే కేంద్రం 90% నిధులు రాష్ట్ర ప్రభుత్వం 10% మాత్రమే నిధులు ఇస్తున్నందువల్ల ఇప్పటివరకు ఇబ్బంది జరగకుండా ఉపాధి కూలీలకు పని దొరకడమే కాకుండా కూలీల సొమ్ము ఎవరి బ్యాంకు ఖాతాలో వాళ్లకు వచ్చేవి అన్నారు అది కాకుండా విబి జీ రామ్ జీ చట్టం అమలు అయితే కేంద్రం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూర్చాలి అందువల్ల రాష్ట్రాలు ఈ రుణాన్ని చెల్లించలేక ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తారన్నారు అనంతరం ఉపాధి హామీ కూలీలతో సంతకాలు సేకరించి తీర్మానించారు ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీను, సాయి కుమార్,లోకేష్,శ్యామ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

## బిజెపి 12వ అధ్యక్షుడిగా నితిన్ నబీన్‌కు హార్దిక శుభాకాంక్షలు



**పులివెందుల, మేజర్‌న్యూస్:** బిజెపి 12వ నూతన అధ్యక్షుడిగా నితిన్ నబిన్ నియ మించడం జరిగింది. సమర్థవంతమైన నా యకత్వంలో భారత దేశంలో విశ్వ వ్యాప్తం చేయాలి పార్టీ బలోపేతం దిశగా పయనించాలని భారత దేశం అగ్రగ్రామీ నిలవాలని కోరుకుంటు న్నాము జనసం ఘం నుండి భారతీయ జనతా పార్టీ 12వ అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా సింహాద్రిపురం మండల అధ్యక్షుడు బిజెపి గజ్జల అమర్నాథ్ రెడ్డి సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి రామాంజ నేయులు సోషల్ మీడియా ఇన్ఛార్జ్ బాలకృష్ణారెడ్డి తదితరులు హార్దికశుభాకాంక్షలు తెలియజేశారు.

## పెంపుడు కుక్కల ప్రదర్శన

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని గోపవరం పంచాయతీ లో వున్న శ్రీ వేంకటేశ్వర పశువైద్య కళాశాలలో ఫిబ్రవరి 04 బుధవారం పెంపుడు కుక్కల ప్రదర్శన జరుగుతుందని కళాశాల ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. పెంపుడు కుక్కలను ప్రోత్సహించడానికి, కుక్కల పెంపకంలో మెళుకువలు తెలుసుకోవడానికి ఇలాంటి ప్రదర్శన తొలిసారి నిర్వహిస్తున్నామని వివరించారు. కావున నగర ప్రజలు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పెంపుడు కుక్కలను ప్రదర్శనకు తీసుకురావడానికి అందరూ ఆహ్వానితులే అని, ప్రదర్శన లో పాల్గొనువారు తమ కుక్కలకు ఆహార సదుపాయములు వారే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రదర్శన లో పాల్గొన దలచినవారు రూ.200/- లు చెల్లించి పెంపుడు కుక్కల క్లినిక్, వెటర్నరీ కాలేజీ, గోపవరం నందు కట్టి ముందు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ప్రదర్శన రోజు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని, ప్రదర్శన లో ఎంపిక చేయబడిన కుక్కలకు బహుమతులు ప్రధానము చేయబడునని వివరించారు. మరిన్ని వివరాలకు 7207169193, 8332902453, 9949807920, 9553886409 నెంబర్లు సంప్రదించాలని సూచించారు.

## ఘనంగా శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో మంగళవారం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేకువజామున సుప్రభాత సేవ మొదలుకొని అమ్మవారికి విశేషంగా గణపతి, నవగ్రహ, రుద్ర, చండీ హోమాలను వేదపండితులు లోకకళ్యాణార్థం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూర్ణాహుతిగా హోమ, సుంగంధ. పూజాద్ర వ్యాలను సమర్పించి భక్తిశ్రద్దలతో పూజించారు. అమ్మవారి మూలవిరాటు పంచామృతాభిషేకం, మంగళ హారతులు, మంత్రపుష్పం, మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలను వేదపండితులు మంత్రోచ్చారణల మధ్య జరిగాయి. అమ్మవారి బంగారు శ్రీచక్ర మేరువుకు ప్రత్యేక పూజలను చేశారు. అమ్మవారి మూలవిరాటు విశేష అభిషేకాలు చేసి వజ్ర కిరీటంతో అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులకు మధ్యాహ్నం అన్నప్రసాద వినియోగం చేశారు. సాయంత్రం 102 మంది ఆర్యవైశ్య తన్యకలు వివిధ రకాల పూలతో నింపిన 102 గంపలను తీసుకొని పురవీధుల్లో వాసవి మాత నామస్మరణల మధ్య వైభవంగా ఊరేగించారు. అనంతరం అమ్మవారి మూల విరాట్ను పుష్పాలతో అభిషేకించారు. 102 మంది ఆర్యవైశ్య మహిళలు సామూహికంగా లక్ష కుంకుమార్చన ఆచరించారు. పసుపు, కుంకుమ, దీపాలు, నైవేద్యంతో అమ్మవారిని అర్చించి తమను కాపాడమని శరణు వేడారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభఅధ్యక్షుడు బు శెట్టి రాంమోహనరావు, కార్యదర్శి మురికినాగేశ్వరరావు. ఆర్యవైశ్య సభప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఆ ఇంజనీరు అభివృద్ధి నిరోధకుడు

### పంచాయతీరాజ్ డిఈఈ పై మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



మైదుకూరు, మేజర్‌న్యూస్: మైదుకూరు పట్టణంలోని వైఎస్ఆర్‌సిపి పార్టీ ఆఫీసులో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అధి కార పార్టీ పైన, ప్రభుత్వ అధికారుల పైన తీవ్ర వ్యాఖ్యలు చేశారు.. రాష్ట్రంలో పరిపాలన ఏ రకంగా ఉందొ నిదర్శనంగా ఈరోజు మైదుకూరు నియోజకవ ర్గంలో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. అమ్మ పెట్టదు అడక్కు తిననివ్వదు అని ఈ రెండు సంవత్సరాల్లో మైదుకూరులో ఏమి అభివృద్ధి జరిగిందని నేను ప్రశ్నిస్తు న్నాను. ఈ ప్రభుత్వ పరిపాలన ప్రతి ఒక్క వర్గాలు నష్టపోయాయి ముఖ్యంగా రైతులు, వ్యాపారస్తులు ఎవరు గాని సంతోషంగా లేరు. ప్రతి ఒక్కరూ గ్రామ స్వరాజ్యం కావాలని కోరుకుంటున్నారు కానీ గ్రామపంచాయతీలను నిర్వీర్యం చేసింది ఈ ప్రభుత్వం. గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం గ్రాంట్స్ ఇస్తుంది ఈ 15వ ఫైనాన్స్ లో కూడా పంచాయతీలకు డబ్బు వచ్చింది. ఆ పంచాయతీలకు వచ్చిన డబ్బు కేవలం ఆ పంచాయతీ అభివృద్ధి మాత్రమే ఉప యోగించాలి. కానీ ఏ పంచాయతీలో అభివృద్ధి జరగకుండా అడ్డుపడుతున్నా రు.ఎక్కడ అభివృద్ధి జరిగితే ఆ గ్రామ సర్పంచుకు మంచి పేరు వస్తుందని అభివృద్ధి జరగకుండా చూస్తున్నారు. అభివృద్ధి జరగకుండా అడ్డుపడుతున్నది ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్.ఏదైనావర్క్ కు సంబంధించిన రిజల్యూషన్ తయారు చేసేది ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్.మండలాలకు సంబంధించి మండల గ్రాంట్ వస్తుంది కానీ మండలాల అభివృద్ధి జరుగుతున్న ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ చేస్తుంది. జిల్లా పరిషత్ కు బోలెడన్ని డబ్బులు వస్తున్నాయి జిల్లా పరిషత్ లో కూడా వర్క్స్ శాంక్షన్ చేస్తున్నారు కానీ ఈ నియోజకవర్గంలో కేవలం ఒక డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆదేశాలతో వర్క్స్ జరగడం లేదు. జిల్లా పరిషత్ లో గాని మండల పరిస్థితిలో గాని వర్కులకు ప్రొసీడింగ్ ఇచ్చారు. కానీ ఈ నియోజకవర్గంలో ఎట్టి పరిస్థితుల్లో వైఎసచవతీతీచర్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఎంపీటీసీలు గాని జెడ్పిటిసిలు గాని సర్పంచులు గాని వర్కులు చేయకూడదు అని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధు ఆదేశాలతో ఏఈ లు పలకడం లేదు. ప్రజల మీద మీకు నమ్మకం ఉంటే మీకు దమ్ము ధైర్యం ఉంటే మే నెలలో జరిగే ఎలక్షన్లలో బ్యాలెట్ పద్ధతిలో జరిపే ధైర్యం మీకుందా! మీరు జరపనిపక్షంలో మేము తెలంగాణ వలె లీగల్ గా కోర్టుకు పోతాము. మీ ప్రభుత్వంలో సర్పంచులకు గాని, ఎంపీటీసీలకు గాని, జడ్పీటీసీలు గాని ఏనాడైనా జీతం వేశారా. మా సొంత గ్రామంలో వర్క్ శాంక్షన్ అయితే వర్క్ చేయనియడం లేదు. మిట్టమానపల్లె, లెక్కలవారిపల్లె,గలవాళ్లపల్లె సంబంధించిన వర్కుల విషయం లోను డివిజనల్ ఇంజనీర్ ఈ విధంగా ప్రవర్తిస్తున్నారు. వారం రోజులు టైం ఇస్తున్నాం దీనిపైన స్పందించకపోతే వారం రోజుల తర్వాత డివిజనల్ ఇంజనీరింగ్ ఆఫీసును ముట్టడిస్తాము.అధికార పార్టీ నాయకుల మాటలు విని అధికారులు పంచాయతీల అభివృద్ధికి అడ్డుపడితే వారి వదిలే ప్రసక్తి లేదని హెచ్చరించారు. 2029లో కచ్చితంగా వైసీపీ పార్టీ అధికారంలోకి వస్తుందని మాజీ ఎమ్మెల్యే రఘురాం రెడ్డి తెలిపారు . జెడ్పిటిసి భర్త వైఎసచవతీతీచర్సిపి నాయకుడు ఏవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ సుధాకర్ యాదవ్ ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత మండల మీటింగ్లో మాట్లాడుతూ అభివృద్ధికి ఏనాడు నేను ఆటంకం చేయను అని చెప్పారు. దానికి అందరం ప్రశంసించాము. కానీ ఇప్పుడు ఎమ్మెల్యే ఏ మండలం మీటింగ్లో పాల్గొనలేదు. అప్పట్లో మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి గాని మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురాంరెడ్డి గాని ప్రతి మండల మీటింగ్ లో పాల్గొనేవారు. అక్కడ సమస్యలు తెలుసుకునేవారు. ఎమ్మెల్యే అభివృద్ధికి ఆటంకం చేయను అని చెప్పారు నేను మా పంచాయతీలో రెండు వర్కులు చేశాను యం బుక్కులు రికార్డు చేయలేదు డివిజనల్ ఇంజనీర్ మధు ను అడుగుతే ఎమ్మెల్యే చేయొద్దు అని చెప్పారు అని తెలిపారు. నా పరిస్థితె కాదు ఇక్కడ ఉన్న అందరూ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు పరిస్థితి కూడా ఇలాగే ఉంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంబటూరు ప్రసాద్ రెడ్డి,ఇరగం రెడ్డి శంకర్ రెడ్డి, కానాల జయచంద్ర రెడ్డి, రాఘవరెడ్డి, గంగాధనం, ఊటుకురు రఘురామిరెడ్డి, నెట్లపల్లి శివరాం, సుబ్బారెడ్డి,గల్లా నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బండి నాగేంద్ర తదితర జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## గజ్జెల మల్లారెడ్డి జీవన సాఫల్య పురస్కారం అందుకున్న కే. రామచంద్ర మూర్తి

### వై.వి.యు..ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్



**వై.వి.యు. పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పాత్రికేయులు, వివిధ పత్రికల్లో సం పాదకులుగా పనిచేసిన కె.రామచంద్రమూర్తి కి గజ్జెల మల్లారెడ్డి జీవన సాఫల్య పురస్కారం (2024-25) ఇవ్వనున్నట్లు యోగి వేమన విశ్వవిద్యాలయ ఉపకులపతి , గజ్జెల మల్లారెడ్డి ట్రస్ట్ అధ్యక్షులు ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ ప్రకటించారు. గజ్జెల మల్లారెడ్డి ట్రస్ట్ పక్షాన యోగి వేమన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసిన పురస్కార గ్రహీత ఎంపిక కమిటీ నిర్ణయం మేరకు కె.రామచంద్ర మూర్తిని ఎం పిక చేసినట్టు వీసీ వెల్లడించారు. కె. రామ చంద్ర మూర్తిగా సుపరిచితులైన కొండుభట్ల రామచంద్ర మూర్తి ప్రఖ్యాత సంపాదకులు, రచయిత, కాలమిస్ట్, వ్యంగ్య రచనలతో సమాజాన్ని మేల్కొలిపే ప్రయత్నం చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి అని, వివిధ పత్రికలలో ఎలక్ట్రానిక్ మాధ్యమాలలో ఆయన పని చేసి గుర్తింపు పొందారని తెలిపారు. నియమిత ఉపకులపతి లేని కారణంగా గత రెండు సంవత్సరాలకు సంబంధించిన పురస్కార ప్రదానోత్సవం వాయిదా పడింది. గత సంవత్సరాలకు సంబంధించి ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు కె శ్రీనివాస్ (2022- 23), ప్రజాశక్తి పూర్వ సంపాదకులు తెలకపల్లి రవి (2023-24) పురస్కారాలకు ఎంపికైన విషయం విదితమే. వీరి ముగ్గురికి కలిపి ఫిబ్రవరి మాసంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో గజ్జెల మల్లారెడ్డి జీవన సాఫల్య పురస్కారాలను అందజేస్తామని తెలిపారు. పురస్కారం కింద 50 వేల రూపాయల నగదుతో పాటు జ్ఞాపిక అందివ్వనున్నామన్నారు.

# ప్రారంభోత్సవంలో పాల్గొనున్న ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి



పీలేరు మేజర్ న్యూస్ : పట్టణంలో ని వివిధ ప్రాంతాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలలో పాల్గొంటున్నట్టు మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామ్మూర్తి మంగళవారం సాయంత్రం తెలిపారు. తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గం శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పీలేరు టౌన్ లో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలలో పాల్గొంటారు. ఉదయం "9 గంటలకు" మదనపల్లి రోడ్డు కామాటంపల్లి దగ్గర నూతనంగా నిర్మించిన సచివాలయం ప్రారంభిస్తారు. "9:15 గంటలకు" శివాలయం నుండి వెటర్నరీ హాస్పిటల్ వరకు సిమెంట్ రోడ్డు ప్రారంభిస్తారు. "9:30 గంటలకు" =జ బస్టాండ్ మెయిన్ రోడ్డు దగ్గర నుండి చెన్నారెడ్డి కాలనీ సిమెంట్ రోడ్డు ప్రారంభిస్తారు."9:45 గంటలకు "వెలుగు ఆఫీస్ దగ్గర నూతనంగా నిర్మించిన సచివాలయం ప్రారంభిస్తారు. "10 గంటలకు' నల్లగుట్ట మరియు సంతగేటు సిమెంట్ రోడ్డు ప్రారంభిస్తారు. "10:15గంటలకు" మోడల్ కాలనీ లో సిమెంట్ రోడ్డు ప్రారంభిస్తారు. "10:30 గంటలకు" మోడల్ కాలనీ లో ఫిల్టర్ ప్లాంట్ ప్రారంభిస్తారు. "11గంటలకు "ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం లో పాల్గొంటారాని మండల కమిటీల కార్యవర్గ సభ్యులు, AMC చేర్మెన్ మరియు డైరెక్టర్లు, సింగల్ విండో చేర్మెన్ మరియు డైరెక్టర్లు,క్లస్టర్ లు, యూనిట్ ఇంచార్జలు, బూత్ కన్వీనర్లు,గ్రామ కమిటీ అధ్యక్షులు, నల్లారి అభిమానులు,తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ప్రజల భద్రతకు భరోసా విజిబుల్ పోలీసింగ్



ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్: ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణతో పాటు జిల్లాలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యంగా వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు వై.ఎస్.ఆర్ కడప జిల్లా పోలీసులు జిల్లావ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని విస్తృతంగా, కట్టుదిట్టంగా మరియు నిరంతరంగా అమలు చేస్తున్నారు. దీని ద్వారా నేరాలకు ముందస్తు నియంత్రణ సాధించడంతో పాటు ప్రజల్లో భద్రతా భావాన్ని మరింత పెంచేలా చర్యలు తీసుకుంటూ శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పుతున్నారు. ఇందులో భాగంగా ప్రొద్దుటూరు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ రాఘవేంద్ర రెడ్డి మంగళవారం స్థానిక మైదుకూరు రోడ్డు లో వాహనదారులకు పలు సూచనలు చేశారు. నేర నియంత్రణపై కఠినమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ, గంజాయి సహా నిషేధిత మత్తు పదార్థాల అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు, నేర ప్రవృత్తులు కలిగిన వ్యక్తులపై గట్టి నిఘా కొనసాగిస్తున్నామన్నారు. నేరాలకు తావులేని జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రత్యేక బృందాలతో నిరంతర తనిఖీలు, గస్తీలు చేపట్టి కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన.. రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలియని లింకులు క్లిక్ చేయరాదని, ఓటీపీలు, బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్? వర్డులు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరితోనూ పంచుకోరాదని ప్రజలకు సూచించారు. సైబర్ మోసాల బారిన పడిన వెంటనే ఆలస్యం చేయకుండా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. రోడ్డు భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత .. రహదారి ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు.

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ వినియోగించాలని, మైనర్ డ్రైవింగ్, సెల్?ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్నా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ప్రపంచం చూపు ప్రకృతి వ్యవసాయం వైపు




సుండుపల్లి మేజర్ న్యూస్ : ఈ నినాదముతో సుండుపల్లె మండలంలోని వెలుగు కార్యాలయము నందు వ్యవసాయ శాఖ. డ్వాక్రా సంఘాలు వివిధ శాఖల సమన్వయంతో కన్వర్జెన్స్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగినది ఈ సమావేశమును ఉద్దేశించి మండల వ్యవసాయ శాఖ అధికారి మహబూబ్ బాషా గారు మాట్లాడుతూ అధిక శాతం రసాయనక ఎరుగులు పురుగుమందులు వాడడం వలన భూమి చౌడుగా మారి పంటలు రోగాలు బాధలు పడుతున్నాయని దీనిని అధిగమించడానికి ప్రకృతి వ్యవసాయం నివారణ ఒక్కటేనని కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమానికి మహిళా సంఘాల ద్వారా బలోపేతం చేయాలని ఈ విధానం వలన అందరి ఆరోగ్యాలు మరియు భూమి పోషక విలువలతో కూడుతుందని తెలపడం జరిగినది . తరువాత మండల ఏపిఎం శ్రీనివాసులు సార్ గారు మాట్లాడుతూ ప్రతి ఒక మహిళా సభ్యురాలు వారి ఇంటి వద్దన పెరటి తోటలు వేసుకోవాలని అందులో పురుగుమందులు రసాయనిక అవశేషాలతో కాకుండా ఆవు మూత్రము ఆవు పేడతో తయారు చేసుకున్న అటువంటి ఘనజీవామృతం ద్రవ జీవామృతులను ఉపయోగించి కూరగాయలు పండించుకుని కుటుంబానికి వినియోగించుకోవాలని వారి యొక్క కుటుంబం బాగున్నప్పుడే గ్రామం బాగుంటుందని ఈ విధానాన్ని ముందుకు తీసుకువెళ్లే కార్యక్రమంలో భాగంగా ఎక్కువ శాతం మందిని ఐసిఆర్పీలుగాను మహిళలని ఎన్నుకోవడం జరుగుతుంద కాబట్టి ఈ విధానాన్ని సహకరించి కొత్తగా తీసుకున్నటువంటి ఎనచవతీతీచంఎనచవతీతీచఫ గ్రామాలైన రాయవరం. పెదనేని కాలువ గుండ్లపల్లి + రెడ్డివారిపల్లి గ్రామాలలో సర్వే జరుగుతుందని అందరు యానిమేటర్లు సహకరించాలని తెలపడం జరిగినది తరువాత ఎం రామాంజనేయులు ఎఫచవతీతీచమ్టి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం 2019వ సంవత్సరంలో ఏపీ సీఅట. నుంచి ఎనచవతీతీచంఎంఎఫ్ గా రూపాంతరము చెంది గ్రామాల్లో పని చేయడం జరుగుతుందని ఈరోజు రైతులకు అధిక శాతం ఖర్చులు గిట్టుబాటు ధర లేక వ్యవసాయం దండగ అనే నినాదం నుంచి వ్యవసాయం పండుగ అనే విధానం వరకు 20 సెంట్లు స్థలములు ఏటీఎం మోడల్ ఆకుకూరల నుంచి గడ్డ జాతి తీగ జాతి పండ్ల తోటల వరకు నిరంతర ఆదాయం పొందవచ్చునని ఈ విధానం తో ఎంతోమంది రైతులు తక్కువ విస్తీర్ణంలో అధిక శాతం ఆదాయం పొందడం సులువు అవుతుందని అదేవిధంగా పి ఎం డి ఎస్ గురించి మామిడి తోటలో ఉన్న రైతులు ఇప్పుడు ఉన్న రవి సీజన్లో అంతర్పంటలుగా 30 రకాల విత్తనాలతో వెదజల్లే విధానంలో వేసుకోవడం వలన భూమి గుల్లబారి నీటిని పట్టి ఉంచుకునే గుణం కలుగుతుందని వరుసగా మూడు సంవత్సరాలు ఈ వేదానాన్ని కొనసాగించిన రైతుల యొక్క పొలాలు మామిడి తోటలో కూడా ఎలాంటి రసాయనిక ఎరువులు వాడకపోయినా మిత్ర పురుగుల శాతం పెరిగి బాగా పూత దశకు వస్తాయని తెలపడం జరిగినది తరువాత డిఎంఎంటి వీరనాగయ్య మాట్లాడుతూ ప్రపంచము చూపు ప్రకృతి వ్యవసాయమని ప్రకృతి వ్యవసాయం పుడమి తల్లికి నైవేద్యం అని భూమి లేనటువంటి నిరుపేద ఎస్సీ ఎస్టీ రైతులు భూమిని కౌలుకు తీసుకొని వారి ఇంటి దగ్గర పెరటి తోటలో అయినా వేసుకున్నచో వారికి ప్రాజెక్టు ద్వారా అవకాశాలు కల్పిస్తుందని తెలపడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి మహబూబ్ బాషా వెలుగు ఏపీఎం. శ్రీనివాసులు సీసీలు నాయక్ సార్ గారురమణ సార్ గారు మరియు సిద్దయ్య సార్ గారు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

# కోమటివాని చెరువులో వ్యర్థపదార్థాలను తొలగించాలి

**- టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గొల్లపూడి తిరుపతి రావు - అన్నమయ్య జిల్లా కలెక్టరుకి అసోసియేషన్ వినతి**





మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణం నడిబొడ్డున వెలసిన కోమటివానిచెరువులో వ్యర్థపదార్థాలను వేయకుండా నిరోదించడంతోపాటు కురవంక ఆక్రమణలు తొలగించాలని కోరుతూ అన్నమయ్య జిల్లా కలెక్టరుకి మదనపల్లె టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులతో అధ్యక్షులు డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లె శాసనసభ్యులు షాజహాన్ బాషా కోమటివాని చెరువు ప్రక్షాళనపై స్పందిస్తూ ఉత్తరం వైపు రోడ్డు వేయించి,సాయంత్రం వేళలో ప్రజలు కూర్చొనుటకు బెంచీలు ఏర్పాటు,చెరువులో బోటింగ్ ఏర్పాట్లు చేయిడానికి ఆలోచిస్తున్నట్లు తెలిపారని గుర్తుచేశారు.పట్టణ నడిబొడ్డులో దాదాపు 43 ఎకరాల విస్తీర్ణం గల కోమటివాని చెరువు నిరాధరణకు గురై పరిసరాలు ఆసుపత్రులు,మాంసం దుకాణదారులు,రోజురోజుకు చెరువులో వ్యర్థాలు,చెరువు నీటిలో పేరుకుపోయిన గుర్రపు డెక్క (తీగలు) జంతు కళేబరాలు,మూలంగా నీరు కలుషితమై కట్టపై ప్రయానించే పాదాచారులకు,వాహన దారులకు దుర్గంధము,దుర్వాసనతో ఇబ్బందిగా మారిందన్నారు.అలాగే చెరువు కట్టపై రోడ్డు గుంతల మయమైందని,కట్టపై రోడ్డుకు ఇరువైపులా రెయిలింగ్ ఏర్పాటు చేసి వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా తగుచర్యలు తీసుకోవాలని కోరారు.కోమటివాని చెరువుకు సప్లయ్ ఛానల్ గా వున్న కురవంక పూర్తిగా ఆక్రమణలకు గురై మురికి కాలువగా మారి ఆ మురుగునీరు చెరువులోనికి రావడంతో అంటువ్యాధులు ప్రబలుతున్నాయన్నారు.కావున కోమటివాని చెరువులోనికి వ్యర్థాలు వేయకుండా నిరోధించి,చెరువులోని గుర్రపు డెక్కను తొలగించి,చెరువు కట్ట రోడ్డుపై గుంతలను పూడ్పించి,రోడ్డుకు ఇరువైపులా రెయిలింగ్ ఏర్పాటు చేయాలని,కురవంకను సర్వే చేయించి పూర్తిగా ఆక్రమణలను తొలగించాలని కోరారు.హంద్రీ - నీవా నీరు కురవంక ద్వారా చెరువులోనికి వచ్చేలా ఏర్పాట్లు చేయాలన్నారు.

# ఇస్లామిక్ ధార్మిక సమ్మేళనానికి ఏర్పాట్లు



కలికిరి మేజర్ న్యూస్: కలికిరి మండల కేంద్రంలో ఏప్రిల్ 11, 12 శని,ఆదివారాల్లో జరగనున్న ఇస్లామిక్ ధార్మిక సమ్మేళనానికి ఏర్పాట్లలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి ముస్లిం మైనారిటీ ప్రముఖులు అన్ని మసీదుల కమిటీ సభ్యులను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. పత్తేగడ పంచాయతీ పరిధిలోని ఇస్తమా నిర్వహణకు గాను స్థలం అనుమతి కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ నీటి వసతి, ఎలక్ట్రిసిటీ, పార్కింగ్ ఏర్పాట్లు చేయిస్తామన్నారు. ఇతర జిల్లాల రాష్ట్రాలలోని 520మసీదుల నుండి వచ్చే వేలాది ముస్లింలు ఇందులో పాల్గొని శాంతి,మతసామరస్యం, విశ్వ మానవ సమానత్వం కోసం ప్రార్థనలు చేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముస్లిం మైనారిటీల పక్షపాతి అని అన్నారు. హజ్ యాత్రకు ఇమామ్ మౌవుజిన్లకు గౌరవ వేతనాలు వంటి సంక్షేమ కార్యక్రమాలు చేసిందన్నారు. కూడలిలో ఉన్న విలువైన ఈద్గా స్థలాన్ని ముస్లింల మనోభావాలను పరిగణలోకి తీసుకొని ప్రార్థనలు జరుపుకోవడానికి కేటాయించామన్నారు. ముస్లింలంటే మాకు ప్రత్యేక అభిమానమని మా సుదీర్ఘ రాజకీయ నేపథ్యానికి భరోసా అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జామియా మసీదు మాజీ అధ్యక్షుడు ప్రముఖ రచయిత డాక్టర్ వేంపల్లి అబ్దుల్ ఖాదర్, మాజీ మండల టిడిపి అధ్యక్షుడు ఎస్ నిజాముద్దీన్, అన్ని మసీదుల మత పెద్దలు, మైనారిటీ ప్రముఖులు టీ. ఖాజా, ఎస్ హాఫీజ్ ఎస్ ఆఫ్రోజ్, హాస్పిటల్స్ సలహా సభ్యుడు మహమ్మద్,ఈద్గా జాఫర్ ,పబ్లిక్ కమిటీ సభ్యులు ఎస్ మస్తాన్ ,ఎస్ అబ్దుల్లా , వి ఖాదర్ వలీ , మునాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా దళిత రైట్స్ సదస్సును జయప్రదం చేద్దాం..



ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో మంగళవారం దళిత హక్కుల పోరాట సమితి ఏఐడిఆరచవతీతీచం డిహెచ్పిఎస్ జాతీయ సమితి సమావేశాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మంచాల హరికుమార్ మాట్లాడుతూ జనవరి 23,24 తేదీలు గుంటూరులో జరుగు ఆల్ ఇండియా దళిత రైట్స్ మూమెంట్ డిహెచ్పిఎస్.ఏపీ జాతీయ సమితి సమావేశాలుకు అన్నమయ్య జిల్లా నుంచి దళితులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సు ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అంజనప్ప దళిత హక్కుల పోరాట సమితి మండల నాయకులు పసుపులేటి భాస్కర్, బాస్ మండల నాయకులు మంత్రాల రమణ, నారాయణ, లక్ష్మీదేవి, వెంకటరమణ, వేమన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల పెరటి తోట అందరికీ ఆదర్శం..స్పెషలాఫీసర్ అమరనాథరెడ్డి



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మోడల్ స్కూల్ లో స్పెషలాఫీసర్ అమరనాథరెడ్డి ఇచ్చిన స్ఫూర్తితో పెంచుతున్న పెరటి తోట నేడు అందరికీ ఓ రోల్ మోడల్ గా నిలిచింది. మంగళవారం అగ్రికల్చర్ ఆఫీసర్ (డి ఆర్ సి) రామకృష్ణరాజు ఏటీఎం మోడల్ ఏ గ్రేడ్ మోడల్ ఫీల్డ్ విజిట్ లో భాగంగా మోడల్ స్కూల్ పెరటి తోటను సందర్శించి ప్రశంసల జల్లు కురిపించారు. ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయంపై చూపిస్తున్న చొరవ స్పెషలాఫీసర్ అమరనాథరెడ్డి లాంటి అధికారుల ప్రోత్సాహం, ఏపీ సీ ఎన్ ఎఫ్ సిబ్బంది పనితీరు అభినందనీయమని ప్రతి పాఠశాల ఓ ప్రకృతి వ్యవసాయ పెరటి తోట కావాలని ఆకాంక్షించారు. ఇదే స్ఫూర్తితో మండలంలోని ఎఫచవతీతీచం టి సిబ్బంది ప్రకృతి వ్యవసాయం సాగుపై దృష్టి సారించి మానవాళి ఆరోగ్యం తో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం నిరంతర కృషితో ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హేమంత్ కుమార్, ఎఫ్ ఎం టి రఘునాథ్, ఎన్ ఎఫ్ ఏ సునీత, ఎఫ్ ఎం టి రాజు, ఎన్ ఎఫ్ ఎఫ్ రుక్మిణి,ఐసిఆర్పి లు నిజాముద్దీన్, రెడ్డప్ప,సునీత, ఆర్సియా భాను, శారద, సిద్ధమల్లు, సుజాత, పద్మజ, సుకన్య, బయమ్మ లు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యస్వామిని దర్శించుకున్న సీఐ కళా వెంకటరమణ



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : నిమ్మనపల్లి రోడ్డు,వశిష్ట పాఠశాలకు ఎదురుగా వెలసిన శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామిని మదనపల్లి తాలూకా సిఐ కళా వెంకటరమణ సతీసమేతంగా దర్శించుకున్నారు.వీరికి ఆలయ ధర్మకర్త రాచపల్లె అనురాధ సుబ్రహ్మణ్యంలు ఘనస్వాగతం పలికి స్వామివారి దర్శనం భాగ్యం కల్పించారు.ఇందులో భాగంగా ఆలయ సాంప్రదాయం మేరకు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సీఐ కళా వెంకటరమణ మాట్లాడుతూ సుబ్రహ్మణ్యం స్వామి ఆలయం నిర్మాణం ఎంతో అద్భుతంగా ఉందని,ప్రశాంతమైన వాతావరణంలో ఆధ్యాత్మిక చింతన ఉట్టిపడేలా ఉందని ప్రశంసించారు.మాఘమాసం ప్రారంభం రోజైన సోమవారం సుబ్రమణ్యం స్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఆలయ ధర్మకర్త రాచపల్లి అనురాధ సుబ్రహ్మణ్యంలు ఆలయాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు.అనంతరం సీఐ దంపతులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## టి.బి మరియు క్యాన్సర్ జబ్బులపై అవగాహన -డిప్యూటీ హెచ్. ఈ. ఓ. మహమ్మద్ రఫీ



కలికిరి మేజర్ న్యూస్: టి. బి (క్షయ) క్యాన్సర్ వ్యాధులపై ప్రజలకు అవగాహన అవసరం అని అవగాహనతో అప్రమత్తంగా ఉండటం వల్ల ఆరోగ్యంగా ఉండచ్చు అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. మంగళవారం మండల కేంద్రం లోని ఎస్. టి. కాలనీ లో నిర్వహిస్తున్న 104 సేవలలో భాగంగా హాజరైన ప్రజలకు క్యాన్సర్ జబ్బులు, టి. బి వ్యాధి పై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. స్థానిక ఏ. ఎమ్. సి. డైరెక్టర్ శ్రీనివాస వర్మ ఆధ్వర్యంలో అందరికి కాన్సర్ పరీక్షలు కరపత్రాలను ఆవిష్కరణ చేశారు. అనంతరం రఫి మాట్లాడుతూ ప్రస్తుత యాంత్రిక జీవితం లో క్యాన్సర్ జబ్బులు ఎక్కువగా వస్తున్నాయని ఇప్పటికైనా మనము ఆరోగ్యకరమైన జీవనసైలిని పాటిస్తూ, సేంద్రియ పద్ధతులలో పండించిన ఆకు కూరలు, కాయగూరలు, సహజ సిద్ధంగా పండిన, పండ్లను తినడం, చేయాలన్నారు. క్యాన్సర్ లలో రొమ్ము, నోటి, గొంతు, జీర్ణాశయ, కాలేయ, రక్త, ఊపిరితిత్తుల, గర్భాశయ, ముఖాద్వార, మెదడు వంటి క్యాన్సర్ లు వస్తున్నాయి. ముఖ్యంగా రేడియేషన్ తగ్గించుకోవాలని, ఎక్కువగా నీరు త్రాగడం, మాంసాహారం తగ్గించుకోవడం, మసాలా, జంక్ ఫుడ్స్ పరిమితం చేసుకోవడం, ప్లాస్టిక్ వాడకం వీలైనంత వరకు తగ్గించడం, ఉప్పు, చక్కర, కారం, నూనె వాడకం లో పొదుపు పాటించాలి అన్నారు. గూట్కా, తంబాకు, కట్లుపొడి వంటి పొగాకు వాడరాదు. స్మోకింగ్ చేయకుండా ఉండటం, మద్యపానం నిలిపి వేయడం చేయాలని, యోగ, ఆసనాలు, ధ్యానం, కాలినడక రోజు దీనచర్య లో భాగంగా చేసుకోవాలని, వైద్యుల సలహాలు లేకుండా సొంత నిర్ణయంతో మందులు వాడరాదని, జీవిత భాగస్వామితోనే లైంగిక సంబంధాలు ఉండాలని అన్నారు. వ్యాధినిరోధక శక్తి తగ్గినపుడు టి. బి. వ్యాధి వచ్చే అవకాశం ఎక్కువ అని, రెండు వారాలకు పైబడి దగ్గు, దగ్గినపుడు గల్ల పడటం, గల్లలో రక్తం చుక్కలు అగుపించుట, నీరసం, గస, ఆయాసం, బరువు తగ్గిపోవడం, ఆకలి లేక పోవుట, రోజు సాయంత్రం జ్వరం వచ్చుట, చమటలు పట్టుట వంటి లక్షణాలు ఉంటే టి.బి అని భావించి దగ్గర లోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం లో టి. బి. నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని, అన్నీ పరీక్షలు మందులు పూర్తిగా ఉచితంగా చేస్తారని, టి. బి. అంటు వ్యాధి బాక్టీరియా వల్ల వస్తుందని, కావున టి. బి. రొగులు దగ్గెటపుడు, తుమ్మెటపుడు చేతి రుమాలు ముఖానికి అడ్డు పెట్టుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమం లో సి. హెచ్ ఓ. శాశీతకుమారి, ఎమ్. ఎల్. హెచ్. పి సాహెరా బాను, ఏ. ఎన్. ఎమ్. రమాదేవి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్ తిరుమల, 104సిబ్బంది పాల్గొన్నారు.

# రెడ్డి సంఘాల సమాఖ్య డైరీ రూపకల్పన అద్భుతం

### - ఏపీ మాజీ సీఎం వై.యస్.జగన్మోహన్ రెడ్డి కితాబు



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : రెడ్డి సంఘాల సమాఖ్య డైరీ రూపకల్పన అద్భుతంగా ఉందని ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కితాబునిచ్చారు.మంగళవా రం తాడేపల్లిలో వైయస్సార్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘాల సమాఖ్య వారి ఆధ్వర్యంలో ముద్రించిన -2026 డైరీని మాజీ సీఎం అట్టహాసంగా ఆవిష్కరించారు.ముందుగా ఆయన రెడ్డి సంఘాల ప్రతినిధులను ఆప్యాయంగా పలకరించి,చిరునవ్వుతో ఆహ్వానించారు.ఈ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి కులస్తుల అభ్యున్నతి కోసం రెడ్డి సంఘాల సమాఖ్య కృషి చేయాలని సూచించారు.రెడ్డి కులస్తులకు వైఎసచవతీతీచర్సిపి అన్నివేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘాల సమాఖ్య అధ్యక్షులు కె.వెంకట కృష్ణారెడ్డి (కావలి),ప్రధాన కార్యదర్శి లెక్కల కొండారెడ్డి (కడప),కోశాధికారి డాక్టర్ ఎం.సుబ్బిరెడ్డి (కడప),కార్యవర్గ సభ్యులు దొంతి రెడ్డి వేమారెడ్డి (శ్రీశైలం),పేరం రామమోహన్ రెడ్డి,ఎం చంద్రశేఖర్ రెడ్డి (మదనపల్లి),శ్రీనివాసులు రెడ్డి (నెల్లూరు),మారం బాల బ్రహ్మారెడ్డి (విజయనగరం),రాష్ట్ర అధ్యక్షులు వైయస్సార్ ఉద్యోగ మరియు విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు నల్లమారి చంద్రశేఖర్ రెడ్డి,రాష్ట్రంలోని వివిధ జిల్లాల రెడ్డి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో పేదరికం లేని సమాజం కోసం అర్హులందరికీ సంక్షేమ పథకాలు ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



చిన్న మండేం, మేజర్న్యూస్ : మంగళవారం రోజు ఉదయం మండలంలోని బోరెడ్డిగారిపల్లి లో మంత్రి గారి స్వగృహం నందు జిల్లా నలుమూలల నుండి వచ్చిన అధికారులు ప్రజలతో ప్రజా దర్బార్ నిర్వహించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా ప్రజల సమస్యలు,అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి గారు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు..ఈ సందర్భంగా కొంతమంది అధికారులు ప్రజలు దుశ్యాలువ పుష్పగుచ్ఛములతో మంత్రి ని సత్కరించినారు....

## చిన్నకూడల గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాలు ఘనంగా నిర్వహణ



లింగాల మేజర్ న్యూస్:- లింగాల మండలంలోని చిన్నకూడల గ్రామంలో పశువుల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేకంగా పశు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ శిబిరాల్లో గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ పశు వులకు ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారు. గ్రామీణ పశువైద్య సహాయకుడు శరత్, పశుసంవర్ధక సహాయకుడు నాగనాయక్ మరియు లింగాల పశువైద్య సహాయశాస్త్ర చికిత్స కేంద్రానికి చెందిన డాక్టర్ మంగేష్ ఆధ్వర్యంలో ఈ శిబిరాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా డాక్టర్ మంగేష్ మాట్లాడుతూ, పశువుల ఆరోగ్య సంరక్షణ రైతుల ఆర్థిక భద్రతకు అత్యంత కీలకమని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా రోగాలను ముందుగానే నివారించవచ్చని ఆయన తెలిపారు. శిబిరాల్లో గోవులు, ఎద్దులు, గొర్రెలు, మేకలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే పశువులకు టీకాలు వేయడం, కీటకనాశక మందులు పిచికారీ చేయడం వంటి సేవలు కూడా అందించారు.

## ట్రాన్స్ఫార్మర్లు దొంగలించారని కేసు నమోదు చేసిన ఎస్సై కొండారెడ్డి

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : పోరుమామిళ్ల మండలంలోని పుల్లీవీడు గ్రామపొలాల్లో 6వ తేదీ 2 ట్రాన్స్ఫార్మర్ లు ,12వ తేదిన రామాయపల్లి, చిన్నాయపల్లి గ్రామ పొలాల్లో 2 ట్రాన్స్ఫార్మర్ లు,14 వ తేదిన రాజాసాహేబ్ పేట గ్రామ పొలాల్లో గల 1 ట్రాన్స్ఫార్మర్ మొత్తం 5 ట్రాన్స్ఫార్మర్ లను గుర్తు తెలియని దొంగలు పగలగొట్టి రాగి వైర్ దొంగిలించారని పోరుమామిళ్ల ఎలక్ట్రికల్ ఏ ఈ ఫిర్యాదు మేరకు పోరుమామిళ్ల సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి గుర్తు తెలియని దొంగలు పైన కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## శంకవరం గ్రామంలో 104 రథం ఆరోగ్య సేవలు అందించిన వైద్య బృందం

కలసపాడు: మేజర్ న్యూస్: కలసపాడు మండలం లోని శంకవరం గ్రామంలో104 వాహన సేవలను నిర్వహించిన వైద్య సేవలలో 62 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు కలసపాడు పీ. హెచ్.సీ. వైద్యాధికారి డాక్టర్ సాయి తేజ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం శంక వరం గ్రామ ప్రజలఅందరికి బి.పి.షుగర్, పరీక్షలు చేసి మందులు అందజేశారు. కలసపాడు ఆరోగ్య కేంద్రం లో అన్ని వ్యాధుల నివారణకు వైద్యసేవలు అందించి,ప్రజల పలు వ్యాధుల తో బాధపడే వారికి అన్ని వేళలా వైద్య సేవలు అందించడమే లక్ష్యంగ వైద్యసేవలునిర్వహిస్తున్నా మని వైద్యాధికారి డా. సాయి తేజ వివరించారు. అలాగే ముగ్గురు గర్భవతులకు హిమోగ్లోబిన్, షుగర్ పరీక్షలు చేసి ఐరన్ టాబ్లెట్స్ అందజేశామని వారు తెలిపారు. అసంక్రమిత వ్యాధులు (ఎన్ సి డి 4) బీ పీ షుగర్, క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి వెంకట సుబ్బమ్మ, ఏం.ఎల్.హెచ్.పీ. శ్రీను, హెల్పచవతీతీచసిస్టెంట్,రామతీర్థం , అరుణ , ఆశ వర్కర్లు మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో హిందూ సమ్మేళన సమీక్ష సమావేశం



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: పట్టణంలోని తొగటవీర క్షత్రియ కళ్యాణ మండపంలో మంగళవారం హిందూ సమ్మేళన సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ హిందూ సంఘాలు, విశ్వహిందూ పరిషత్ , బజరంగదళ్, ఆరచవతీతీచసువతీతీచస్, నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విభాగ్ ప్రచారక్ లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రొద్దుటూరులోని 20 బస్తీలలో హిందూ సమ్మేళనాలు ఘనంగా జరిగాయని, ఇదే విధంగా ముందుముందు కూడా ఇలాంటి సమ్మేళనాలు విజయవంతమయితాయని ఆయన అన్నారు. దేశం మొత్తం మీద ఇలాంటి కార్యక్రమాలు దిగ్విజయంగా జరిగాయని ఈ కార్యక్రమం వలన హిందువులలో ఐక్యత ఏర్పడిందని ప్రతి హిందువును ఒకే తాటిపైకి తీసుకురావడంలో ఈ హిందూ సమ్మేళనాలు చేయడం ద్వారా ప్రతి ఒక్కరూ ఐక్యమత్యం అయ్యారని ఆయన అన్నారు ప్రతి హిందువు మన సంస్కృతి సంప్రదాయాలను క్రమం తప్పకుండా పాటిస్తూ భవిష్యత్ తరాలకు మన సంస్కృతి సాంప్రదాయాలు అలవాటు చేయాలని అన్నారు మొత్తం హిందువులంతా సంఘటితమై ఐక్యమత్యంగా ఉండాలని మన దేశాన్ని గురుస్థానంలో నిలవాలి నిలపాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన సమన్వయకర్త డాక్టర్ టి డి వరుణ్ కుమార్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నాగార్జున, కాల్వ చలపతి, మార్కండేయ ప్రొద్దుటూరులోని 20 బస్తీల హిందూ సమ్మేళన సమన్వయ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## మోడంపల్లె దోబీకానాలో విద్యుత్ బిల్లుల సమస్య పరిష్కరించాలి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక మోడంపల్లె దోబీకానాలో విద్యుత్ బిల్లుల సమస్య పరిష్కరించాలని భారతీయ జనతాపార్టీ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు పాలెం కిరణ్ కుమార్ కోరారు. మంగళవారం ఈ విషయమై ఆయన ప్రొద్దుటూరు పట్టణ రజక సంక్షేమ సేవా సంగం ఇరువురు కలిసి మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో కమిషనర్ రవిచంద్రారెడ్డికి వినతి పత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ మోడంపల్లి వీధిలోని రజకులు కులవృత్తి చేసుకునే దోబీకానాలో కరెంట్ సదుపాయం కొన్ని ఏళ్లగా మన మున్సిపాలిటీ వారు బిల్లులు చెల్లించేవారని, అయితే ఈ మధ్యకాలంలో కరెంటు బిల్లు పైకాన్ని చెల్లించడము నిలిపివేశారని వివరించారు. కావున రజక కుటుంబాలు జీవనోపాధిని కోల్పోవడం జరిగిందని, ఇలా పలు సమస్యలను లెటర్ పైన వ్రాసి ఇవ్వగా ప్రొద్దుటూరు మునిసిపల్ కమిషనర్ కి ఇవ్వగా వెంటనే కమిషనర్ మునిసిపల్ ఇంజనీర్ కి ఫార్వర్డ్ చేసి తక్షణమే సమస్యను పరిష్కరించమని చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బీజేపీ పట్టణ అధ్యక్షులు పాలెం కిరణ్ కుమార్, రాజకాభివృద్ధి సంస్థ రాష్ట్ర కార్యదర్శి పొట్టిపాటి బాబు, బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబెర్ గురు ప్రసాద్, అసెంబ్లీ కో కన్వీనర్ గౌరీశంకర్, రవి, శంకర్, గురు రాజేష్, మోడంపల్లె రజక వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం



కలసపాడు మేజర్ న్యూస్ స్థానిక వాసవి కన్యక పరమేశ్వరి ఆలయంలో మంగళవారం ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఘనంగా అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తెల్లవారుజామున ఆర్యవైశ్యులు పురవీధుల గుండా నగర సంకీర్తనలు చేశారు అనంతరం వినాయకునికి నగరేశ్వరునికి వాసవి మాతకు ప్రత్యేక పూజలు చేశారు అనంతరం అభిషేకాలు నిర్వహించారు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు సాయంత్రం మహిళలు లక్ష కుంకుమార్చన చేశారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కామిశెట్టి సుదర్శన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మేరా భారత్ మహాన్ సేవా పురస్కారం 2026కు ఎన్నికైన బియస్ నారాయణరెడ్డి



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలంకు చెందిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులకు మేరా భారత్ మహాన్ సేవా పురస్కారం 2026 కు గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గొట్టిముక్కల చెన్నకేశవులు ఎన్నిక చేసినట్లు బి యస్ నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు స్వచ్ఛందంగా గత 30 సంవత్సరాల నుండి సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు అత్యంత గౌరవ పురస్కారం జనవరి 26 గణతంత్ర దినోత్సవం వేడుకలకు ముందు రోజు ప్రెస్ క్లబ్ మార్కాపురం జిల్లా నందు పురస్కారం అందుకోవాల్సి ఉంటుందన్నారు గౌరవ పురస్కారం అందిస్తున్న గొట్టిముక్కల చెన్నకేశవులకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు స్వచ్ఛందంగా అనాథ శవాలకు అంత్యక్రియలు నిర్వహించటం అలాగే మిగులు భోజనాలు పేద ప్రజలకు అందించటం నిర్భాగ్య స్థితిలో ఉన్న అవ్వతాతలను ఆశ్రమాలలో చేర్పించి వారి యొక్క జీవితం ధన్య జీవితాలుగా ఉండేటట్టు ఏర్పాటు చేయడం దాతల సహకారంతో తల్లిదండ్రులులేని నిరుపేదలకు విద్యాసామాగ్రి చదువుకునే వారికి అందించటం రంగస్వామి దర్శన భాగ్యానికి వచ్చే భక్తులకు శనివారం భోజనాన్ని ఏర్పాటు చేయడం అలాగే సోమవారం శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమం గిద్దలూరు నందు భోజనాలు ఏర్పాటు చేయడంతో ఇంత గొప్పగా భారతదేశం పేరు మీద పురస్కారం అందుకోవడం చాలా ఆనందంగా ఉందని బి యస్ నారాయణరెడ్డి తెలిపారు

## అంగన్వాడి కేంద్రాలపై పర్యవేక్షణ లోపమా..?



కలసపాడు మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల అభివృద్ధి కోసం అంగన్వాడి పాఠశాలను ఏర్పాటు చేసి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంటే కొందరు అంగన్వాడీ టీచర్లు విధుల పట్ల అలసత్వం వహిస్తున్నారు. విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించడంతోపాటు వారికి చిన్న వయసులోనే నైతిక విలువలు నేర్పించాలనే ఉద్దేశంతో ఒక అంగన్వాడి కేంద్రానికి ఆయా,టీచర్ ను ఏర్పాటు చేస్తే వారు మాత్రం విధులకు సమయపాలన లేకుండా వస్తూ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుంటే సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.. ఇది ఎక్కడో కాదు కలసపాడు మండలంలోని మహానంది పల్లె గ్రామంలో మంగళవారం అంగన్వాడీ కేంద్రాన్ని నేటి దినపత్రిక సూర్య ప్రతినిధి సందర్శించగా సమయం ఉదయం 10 గంటలు దాటుతున్న అక్కడి అంగన్వాడి టీచర్ విధులకు రాలేదు.. సరైన సమయంలో పాఠశాలకు చేరుకొని వారు విధులు నిర్వహించవలసిన అవసరం ఎంతైనా ఉంది. అక్కడ ఉన్నది కేవలం 6 మంది విద్యార్థులు మాత్రమే వారికి కూడా విద్యాబుద్ధులు నేర్పించడంలో నిర్లక్ష్యం వహించడంపై పలువురు మండిపడుతున్నారు. ఇది కేవలం ఒక మహానంది పల్లె కాదు ఇలా మండలంలో కొన్ని అంగన్వాడి కేంద్రాలలో పిల్లలు లేకపోవడం ఒకవేళ పిల్లలు ఉన్నా ఆయా మాత్రమే వచ్చి విధులు నిర్వహించడం అంగన్వాడీ టీచర్లు నామమాత్రంగా విధులు నిర్వహించడం జరుగుతున్నాయని పలు బహిరంగ ఆరోపణలు వినపడుతున్నాయి..? ఈ విధమైనటువంటి నిర్లక్ష్యం జరుగుతున్న సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల వారికి ఏమైనా నెలసరి ముడుపులు ఏమైనా చెల్లుతున్నాయా అనేటువంటి ఆరోపణలు వినపడుతున్నాయి.. ఏది ఏమైనా జిల్లా ఉన్నతాధికారులు అంగన్వాడీ కేంద్రాల పై దృష్టి సారిస్తే పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల అభివృద్ధికి ఎంతో తోడ్పడవచ్చు అని పలువురు కోరుతున్నారు. మండల నియోజవర్గ స్థాయి అధికారులు మాత్రం వారిపై సరైన శ్రద్ధ పెట్టకపోవడంతోనే విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. చూద్దాం విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నటువంటి అంగన్వాడీ టీచర్లపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే..

## మృతుని కుటుంబానికి పాలకొండు రాజశేఖర్ రెడ్డి ఆర్థిక సాయం



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలం ఎస్ వెంకటాపురం, బెడుసుపల్లె కాలనీకి చెందిన దర్శి నాగయ్య సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న అట్లూరు మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి అంత్యక్రియల కోసం 5000 రూపాయలను ఆర్థిక సాయం చేశారు ఈ సందర్భంగా పాలకొండు రాజశేఖర్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులతో చరవాణిలో పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటానని బాధిత కుటుంబానికి మనో ధైర్యాన్నిచ్చారు రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకుడు నాగం సుబ్బారెడ్డి మృతునికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకి ఆర్థిక సాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చిన్న గంగయ్య , పరశురాముడు, డీలర్ యల్లయ్య ,మల్లెం కొండయ్య, శంకర్, అశోక్, సుబ్బరాయుడు తదితరులు మృతునికి నివాళులర్పించారు

## రెండో రోజు చేరుకున్న భాగవత సప్తాహం



లింగాల మేజర్ న్యూస్:- లింగాల మండలంలోని తాతిరెడ్డి పల్లె గ్రామంలో శ్రీ కోదండ రామాలయంలో నిర్వహిస్తున్న భాగవత సప్తాహ మహోత్సవం మంగళవారం రెండో రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. గ్రామస్తుల సహకారంతో దంతలపల్లి భాగవత భక్త సమాజం ఆధ్వర్యంలో ఈ భాగవత సప్తాహం ఘనంగా కొనసాగుతోంది. ప్రతిరోజూ ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తూ అనంతరం భాగవత పఠనం సాగుతోంది. పౌరాణిక కథనాలతో కూడిన ప్రసంగాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి.కార్యక్రమం చివరి రోజు వరకు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.భాగవత పఠనాన్ని వినేందుకు మహిళలు, యువకులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీరశివారెడ్డి నాయకత్వం ప్రజలు కోరుకుంటున్నారు

ఇండిపెండెంట్ గానైనా పోటీకి సిద్ధం - వీరశివారెడ్డి అనుచరులు భాస్కర్



కమలాపురం, మేజర్‌న్యూస్: మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి నాయకత్వం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన అనుచరుడు భాస్కర్ అన్నారు, ఈ సందర్భంగా కమలాపురంలో విలేకరుల సమావేశంలో భాస్కర్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి నాలుగు పర్యాయాలు ఎన్నికల్లో పోటీ చేసి మూడు సార్లు గెలిచి ప్రజలకు నిజాయితీగా సేవలందించారన్నారు, ఆయన పాలనలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలయ్యాయని తెలిపారు, ప్రస్తుతం ప్రజలు ఉన్న నాయకత్వంతో విసుగు చెంది, మళ్లీ వీరశివారెడ్డి పాలనను కోరుకుంటున్నారని పేర్కొన్నారు, ప్రజల్లో ఉన్న ఆదరణే వీరశివారెడ్డి బలమని తెలిపారు, అవసరమైతే ఆయన ఇండిపెండెంట్?గా అయినా ఎన్నికల బరిలో నిలిచే సత్తా, ధైర్యం ఉన్న నాయకుడని అన్నారు. చెన్నూరు మండలంలో గుర్తింపు లేని వారు పెద్ద నాయకులపై వ్యాఖ్యలు చేయడం సరికాదని ఎద్దేవా చేశారు, రాజకీయాల్లో మాట్లాడేటప్పుడు స్థాయి, హోదా తెలుసుకొని మాట్లాడాలన్నారు..

## పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులకు సూచనలు



**కాశినాయన మేజర్‌న్యూస్:** కాశినాయన మండలంలోని గంగనపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ఏవో చంద్రమోహన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు మొక్కజొన్న, సజ్జ పంటలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న మొలకలు ఎక్కువగా ఉండకుండా పథలాగా ఉన్నట్లయితే, పోషక విలువలు పెరిగి తెగులు నివారణ నుండి బయట పడతాయని ఆయన చెప్పారు. అలాగే ప్రతి ఒక్క రైతు ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని అన్నారు. గంగనపల్లి పంచాయతీలో 400 ఎకరాల భూమిలో రైతులు ఇలాంటి పంటలు పండిస్తున్నారని తెలిపారు. ఈ క్రాప్ బుకింగ్ చేసుకున్న వారికి వారి పాసుబుక్కుల ప్రకారం ఎరువులు ఇవ్వడం జరుగుతుందని, ఆయన అన్నారు. ఫీల్డ్ లో వేసిన పైరు గురించి రైతుల వద్దకు వెళ్లి చెప్పాల్సిన బాధ్యత మన పైన ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అధికారి శ్రీను పాల్గొన్నారు.

## ఇంటి పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధి పాటుపడాలి



**కాశినాయన, మేజర్‌న్యూస్ :** మండలంలోని గొంటువారి పల్లి ,బాలాయపల్లె, గ్రామపంచాయతీ లో ప్రజలు ఇంటి పనులు సకాలంలో చెల్లించాలని, పంచాయతీ అభివృద్ధి అధికారి అశోక్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన గ్రామ సందర్శన చేశారు. ఈ సందర్భంలో భాగంగా ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రం వద్ద నిలిచి పోయిన నీటిని పరిశీలించి వెంటనే పైపులైను పనులను చేపించారు. చెల్లింపు విషయంలో ప్రజలే మనమిత్ర వాట్సాప్ ద్వారా డిప్యాడ్ నోటీసులు పంపించుకోవచ్చు అని అన్నారు పారిశుద్ధ్యానికి ప్రజలు సహకరించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. చెత్తను పారిశుద్ధ్య కార్మికులకు మాత్రమే అప్పచెప్పాలన్నారు. మురికి ఉన్నచోట బ్లీచింగ్ పౌడర్ చల్లి దోమలు రాకుండా తద్వారా అనారోగ్యాలు పాలు కాకుండా ప్రజలే చర్యలు తీసుకోవాలన్నారు.

# గంజికుంట, ఉస్థలవరం గ్రామాలలో రబీ పొలం పిలుస్తోంది కార్యక్రమం

**మైదుకూరు మేజర్‌న్యూస్:** మైదుకూరు మండల వ్యవసాయ అధికారి ఇ.బాల గంగాధర్ రెడ్డి అధ్యక్షతన గంజికుంట మరియు ఉస్థలవరం గ్రామాలలో రబీ పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా మినుము, మొక్కజొన్న, పంటలో వచ్చే సమస్యలు మరియు ఆ గ్రామాల్లో సాగు చేసిన పంటల స్థితిగతుల గురించి రైతులతో చర్చించడం జరిగింది.అలాగే ప్రభుత్వం ద్వారా వచ్చే అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకాల గురించి అర్హులు మరియు అనర్హులు ఎలా అవుతారు అనే దాని గురించి రైతులకు వివరించడం జరిగింది. రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు గురించి కూడా వివరించారు. గ్రామము లోని రైతులు అందరూ రైతు సేవ కేంద్రం నందు పాస్ బుక్, ఆధార్, సెల్ నెంబర్ తీసుకొని వెళ్లి తప్పని సరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ - రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు నమోదు చేసుకోవాలి అని తెలియజేశారు. రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య అనేది ప్రభుత్వం ద్వారా అందించే వ్యవసాయ అనుబంధ పథకాలకు తప్పనిసరి అని తెలియజేశారు. ప్రస్తుతం రబీ పంట నమోదు కార్యక్రమం జరుగుతున్నది. రైతు సేవా కేంద్ర సిబ్బంది అందరూ తమ పరిధి లో ఉన్న గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటలను నమోదు చేస్తారని తెలియజేశారు. మినుము, మొక్కజొన్న , సజ్జలు, మిరప, టమోటా, ఆకు కూరలు, రైతులు సాగుచేసిన ప్రతి పంటను తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని తెలియజేశారు. పంట చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం ద్వారా సున్నా వడ్డీ పంట రుణాలు, పంట నష్ట పరిహారం, క్రాప్ ఇన్సూరెన్స్, కనీసం మద్దతు ధర,



ప్రభుత్వం ద్వారా పంట కొనుగోలుకు మొదలగు వాటికి అవకాశం ఉంటుందని తెలియజేశారు .ఈ కార్యక్రమం లో సెరికల్చర్ అధికారి గుర్రప్ప మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీలు గురించి పట్టుపురుగుల పెంపకం ద్వారా కలిగే ఉపయోగాలు గురించి రైతులకు క్లుప్తంగా వివరించడం జరిగింది అనంతరం ఏవో ఆధ్వర్యంలో పంట పొలాలను సందర్శించి వాటిలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో మైదుకూరు మండల వ్యవసాయ అధికారి ఇ.బాల గంగాధర్ రెడ్డి ,సెరికల్చర్ అధికారి గుర్రప్ప, వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## స్మశానానికి దారి ఏర్పాటు చేస్తాం ప్రజలు అధైర్య పడవద్దు : రవీంద్రారెడ్డి



**కాశినాయన, మేజర్‌న్యూస్ :** కాశినాయన మండలం మిద్దెల ఎస్సీ కాలనీలో సుమారు 300 కుటుంబాలు నివసిస్తున్నారు. వారిలో ఎవరైనా మరణిస్తే పంట పొలాల గట్టుమీద, నీటి గుంటల మీద వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని సోమవారం కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేయడం తో పలు వార్త కథనాలు వచ్చాయి. ఈ విషయంపై టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి ఆదేశాల మేరకు బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి మండల తాసిల్దార్ వెంకటసుబ్బయ్య తో కలసి స్మశానానికి వెళ్లే దారిని పరిశీలించారు.ఎవరైనా మరణిస్తే ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్నామని స్థానిక ప్రజలు ఆయనకు విన్నవించుకున్నారు. ఎవరు అధైర్య పడవద్దని సంబంధిత అధికారులతో చర్చించి మీ సమస్యను పరిష్కార దిశగా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. స్మశానానికి వెళ్లే దారి గురించి విచారణ చేపట్టి వేగంగా తమకు నివేదిక అందిస్తే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమస్య పరిష్కార దిశగా కృషి చేస్తామని అధికారులకు తెలిపారు. వెంటనే స్పందించి స్మశాన సమస్యను తెలుసుకునేందుకు స్వయంగా ప్రజల వద్దకు వచ్చిన రవీంద్రారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఆయనతోపాటు ఆరచవతీతీచ అమర్నాథ్ రెడ్డి, వీఆర్వో,సర్వేయర్,టీడీపీ నాయకులు పోలిరెడ్డి,తదితరులు ఉన్నారు.

## కాలనీ వాసులకు దుప్పట్లు పంపిణీ




కాశినాయన, మేజర్‌న్యూస్ : మండలంలోని వరికుంట్ల గ్రామ సమీపంలో గల యానాది కాలనీ వాసులకు మంగళవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి, గౌరవ సలహాదారులు బత్తుల కిషోర్ వినయ్ దాస్ మాట్లాడుతూ అడవి దగ్గర గా ఉండటంతో చలి ఎక్కువగా ఉన్నందున ప్రతి ఏటా దాతల సహకారంతో తమ సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లను అందచేస్తున్నామన్నారు. జనావాసాలకు, నాగరికతకు దూరంగా అడవులకు దగ్గరగా నివసిస్తూ కనీస అవసరాలకు కూడా నోచుకోక అవస్థలు పడుతున్నా గిరిజన కాలనీలను గుర్తించి ఎన్నో ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు చంద్ర శేఖర్ ఆచారి, జయరాం, హరి,లతో, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ముక్కా రూపానంద రెడ్డి, ముక్కా వరలక్ష్మి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్:** భక్తిశ్రద్ధలతో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ మహోత్సవం.. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన ముక్కా దంపతులు. ఘన స్వాగతం పలికిన ఆర్యవైశ్య పెద్దలు, నాయుకులు, మహిళలు. రైల్వే కోడూరు పట్టణం నందు మాఘ శుద్ధ విదియ సందర్భంగా నిర్వహించిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో లిరైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్? ముక్కా రూపానంద రెడ్డి , ఆయన సతీమణి ముక్కా వరలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవికి పట్టువస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆశీర్వాదాన్ని స్వీకరించారు.పూజ అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ముక్కా దంపతులకు పూల మాల వేసి సత్కరించారు. ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ, శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి కృపతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆరోగ్యం, ఐశ్వర్యం సమృద్ధిగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ మహోత్సవంలో ఆర్యవైశ్య సోదర సోదరీమణులు,రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టి నాగేంద్ర ,పెండ్యాల విజయకుమార్ చైర్మన్ ,కొప్పరపు నరసింహులు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

